జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 26, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




రైల్వేకోడూరు ప్రజాగళం సభలో పాల్గొనేందుకు రాజంపేట నుండి ఒకే చాపర్‌లో బయలుదేరిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కిరణ్ కుమార్ రెడ్డి




## కూటమి వైపే

# కొత్త ఓటర్లు!

- మొత్తం ఓటర్లు 4,08,07,256 మంది
- మహిళా ఓటర్లు 2,07,065 మంది
- పురుష ఓటర్లు 2,00,09,275 మంది
- సర్వీసు ఓటర్లు 67,434
- థర్డ్ జెండర్ ఓటర్లు 3482 మంది
- కొత్తగా నమోదయిన యువ ఓటర్లు 8.13 లక్షల మంది
- ముసాయిదా తర్వాత పెరిగిన కొత్త ఓటర్లు ౧ 5.08 లక్షల మంది
- నిరుద్యోగులు, యువకులు ఎన్డీఏ వైపే
- జగన్ హయాంలో రాని పరిశ్రమలు
- వచ్చినవే వెనక్కి వెళ్లిన వైనం
- బాబు వస్తేనే కొత్త కంపెనీలు వస్తాయన్న ఆశ
- పంచడమే తప్ప ఉద్యోగాలు లేవన్న అసంతృప్తి
- అమరావతి నిర్మిస్తే లక్షల ఉద్యోగాలు వచ్చేవన్న భావన
- జగన్ పనితీరుపై ఉత్తరాంధ్ర, కోస్తా నిరుద్యోగుల ఆగ్రహం

(మార్తి సుబ్రహ్మణ్యం)

“ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించుకుని కడుతున్న పన్నును పప్పు బెల్లాల్లా ఓట్ల కోసం ఇతరులకు పంచడం తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమిటి? మేం కట్టిన పన్నును ఇతరులకు ఉచితంగా పంచే అధికారం ఎవరిచ్చారు? అసలు ప్రజలు మాకు ఉచితంగా ఇవ్వమని ఏమైనా అడిగారా? ఈ ఐదేళ్లలో కొత్తగా ఎవరికైనా ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? ఉన్న కంపెనీలను వెనక్కి పంపించడమేనా ఈ ప్రభుత్వ గొప్పతనం? మళ్లీ మేం హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వెళ్లడానికి కారణమెవరు? అమరావతిలో రాజధాని నిర్మిస్తే ఎన్ని లక్షల ఉద్యోగాలు వచ్చేవి? అయినా పన్నులతో వసూలయిన డబ్బును పంచడానికి సీఎం ఎందుకు? బటన్లు నొక్కడానికి చప్రాసీ అయినా సరిపోతారు కదా? అందుకే మేం ఈ ప్రభుత్వానికి ఓటేయం. మళ్లీ చంద్రబాబు వస్తే కంపెనీలు వస్తాయన్న నమ్మకం మాకుంది”

- ఇదీ ఏపీలో కొత్తగా నమోదయిన యువ ఓటర్లు, నిరుద్యోగుల మనోగతం.

ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు కీలకపాత్ర పోషించబోతున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత నమోదయిన కొత్త ఓటర్లు.. మిగతా.. 2లో



- అన్నమయ్య ప్రాజెక్టును ముంచిన వ్యక్తి పాపాల పెద్దిరెడ్డి
- డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం.
- వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి గులకరాయి గాయానికి మీరే చికిత్స చేయాలి
- ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుమార్తెను చదివించి, ఉద్యోగం ఇస్తాం
- రాజంపేటలో మెడికల్ కాలేజీ కట్టిస్తాం
- గాలేరు-నగరి పూర్తి చేసి రాజంపేటకు కృష్ణా జలాలు తెస్తాం
- కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించి బాధితులను ఆదుకుంటాం
- బీజేపీతో పొత్తుపై వైకాపా తప్పుడు ప్రచారం-ముస్లింలకు న్యాయం చేసింది... చేసేది మేమే
- రాజంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

## జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే

# మీ ఆస్తులను దోచేస్తాడు

రాజంపేట,మహానాడు: రాజంపేట ప్రజల ఉత్సాహం చూస్తుంటే పోలింగ్ స్టేషన్లు దద్దరిల్లిపోయేలా ఉన్నాయి. రాష్ట్రంలో తిరుగుబాటు ప్రారంభమైంది. ఈ తిరుగుబాటులో జగన్ రెడ్డి కొట్టకుపోతాడు. మీ ఉత్సాహం చూస్తుంటే జగన్ రెడ్డిని ఇంటికి పంపడం ఖాయం. రాజకీయాల్లో నేను కిరణ్ కుమార్ రెడ్డిలు చాలా కాలం నుంచి ఉన్నాం. కిరణ్ కుమార్ రెడ్డి చాలా అనుభవజ్ఞుడు. బాలసుబ్రమణ్యం మీ అభిమాన నాయకుడు పాలకొండ రాయుడి కుమారుడు...ఇద్దరిని మంచి మెజారిటీతో గెలిపించాలి. పాపాల పెద్దిరెడ్డి దోపిడీదారుడు. పవన కళ్యాణ్ గుండెల్లోంచి మాట్లాడాడు. ఈ అరాచక శక్తులను అధికార పీఠం నుంచి దించడానికి మీరందరూ సిద్ధంగా ఉండాలి.

### జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ ఆస్తులను దోచేస్తాడు

లక్ష్మీ ప్రసన్న అనే ఈ అమ్మాయి... ఒంటిమిట్టకు చెందిన చేనేత కార్మికుడు పాల సుబ్బారావు కుమార్తె. ఆయనకున్న పొలం అమ్మి అప్పులు కట్టి పిల్లలను బాగా చదివించాలనుకున్నాడు. వైకాపా నాయకులు సుబ్బారావు పొలాన్ని ఆక్రమించుకుని కబ్జా చేశారు. ఆన్ లైన్ లో సుబ్బారావు పేరు తొలగించి వారి పేర్లు ఎక్కించుకున్నారు. ఎమ్మార్వో దగ్గరి వెళ్లినా న్యాయం జరగలేదు. అందుకే మిగతా.. 7లో



## ఇది జగనాసుర రక్త చరిత్ర

- గత ఎన్నికలకు వారం రోజుల ముందు సాక్షిలో నారా సుర రక్త చరిత్ర అని తప్పుడు కథనాన్ని రాశారు
- ఇప్పుడు ఎన్నికలకు రెండు వారాల ముందు అసలు నిజాన్ని దస్తగిరి బయట పెట్టారు
- అవినాష్ రెడ్డి ఏది చెబితే అది చేయాలని ఆనాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి ఆదేశించారని స్వయంగా దస్తగిరే వెల్లడించారు
- వైఎస్ వివేకానంద హంతకులెవరో ప్రజలకు తెలుసునని చెప్పకనే నిజం చెప్పేసిన జగన్మోహన్ రెడ్డి
- వైఎస్ వివేకానంద రెడ్డి హత్య వెనక ఉన్నది ఆ జంటే
- రాయలసీమలోనూ కూటమిదే ప్రభంజనం... 150 స్థానాలు ఖాయం
- జగన్ కావాలా... పోవాలా అని జరుగుతున్న ఈ ఎన్నికల్లో జగన్ పోవాలనుకునే వారంతా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమికి ఓటు వేయండి
- నరసాపురం ఎంపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు రఘురామకృష్ణంరాజు

నరసాపురం,మహానాడు: గత ఎన్నికలకు వారం రోజుల ముందు సాక్షి దినపత్రికలో రాసినట్టుగా ఇది నారాసుర రక్త చరిత్ర కాదని, జగనాసుర రక్త చరిత్ర అని దస్తగిరి ప్రకటన ద్వారా స్పష్టం అయిందని నరసాపురం ఎంపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు రఘురామ కృష్ణంరాజు అన్నారు. అవినాష్ రెడ్డి ఏమి చెబితే అది చేయమని, నీకు ఎటువంటి ఇబ్బంది రాకుండా నేను చూసుకుంటానని మిగతా.. 9లో

# పులివెందుల పంచాయితీ

## వీళ్ళా వైఎస్ వారసులు?

- స్వలాభం, రాజకీయ స్వార్థం కోసం
- పచ్చ మూకతో కలిసి కుట్రలా?
- ఇంతకన్నా దిగజారుడుతనం ఉందా...
- చనిపోయాక కేసు పెట్టిన దుర్మార్గమైన పార్టీతో కలుస్తావా...
- శత్రువు ఇంటికి పసుపు చీరకట్టుకుని వెళ్లి మోకరిల్లావ్...
- ఆయన రాసిన స్క్రిప్టునే చెల్లెమలు చదువుతున్నారు
- అవినాష్ తప్పు చేయలేదని నమ్మా... అందుకే టికెట్ ఇచ్చా...
- చిన్న పిల్లాడి జీవితాన్ని నాశనం చేసేందుకు పెద్ద పెద్ద కుట్రలు
- వివేకాను కుట్రతో ఓడించిన వారితో చెట్టపట్టాలా...
- మహానేతకు ఎవరు వారసులో ప్రజలే చెబుతారు...
- పులివెందుల బహిరంగసభలో సీఎం జగన్ వ్యాఖ్యలు



6లో

## సాక్షిలో చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా?

- సీఎం జగన్‌కు సోదరి సునీత సవాల్
- తప్పు చేసింది నా భర్త అయితే అరెస్ట్ చేయండి.
- కోర్టులు, పోలీసులు, సీబీఐ అంటే జగన్‌కు గౌరవం ఉందా?
- జగన్ ఇప్పటికైనా బ్యాండేజ్ తీసేయడం మంచిది
- వైఎస్ వివేకా కుమార్తె సునీత



6లో

## జగన్.. షర్మిల.. సునీత.. ఒక 'రక్త'బంధం!

- సొంత చెల్లెమ్మలపైనే జగనన్న బురదనా.. హవ్వ
- పసుపు చీరకట్టుకున్నా నిందిస్తారా?
- అది సంప్రదాయానికి గుర్తని తెలియదా?
- వైఎస్ వారసులెలా అవుతారన్న దానికేమిటి అర్థం?
- షర్మిల వైఎస్‌కు పుట్టలేదని గతంలో వైసీపీ సోషల్ మీడియా బురద
- ఇప్పుడు సోదరుడు జగన్ వారసురాలు కాదని వ్యాఖ్య
- వైఎస్ వ్యతిరేకులతో జత కట్టారంటూ

5లో

చెల్లెమ్మలపై జగనన్న నింద

- మరి పరిమళ్ నత్వానీకి రాజ్యసభ సీటు ఎలా ఇచ్చారు?
- చెల్లెళ్లపై జగనన్న చేసిన వ్యాఖ్యలపై మహిళాలోకం కన్నెర్ర
- పసుపుచీర కట్టుకోవడంపై చేసిన వ్యాఖ్యలు రచ్చ
- సంప్రదాయాన్ని వెక్కిరిస్తారా అంటూ ఆగ్రహం
- వైసీపీకి దూరమవుతున్న మహిళలు
- తలపట్టుకుంటున్న వైసీపీ అభ్యర్థులు

## నీ చెల్లెళ్లను నీ పార్టీవాళ్లు నిందిస్తుంటే పట్టదా జగన్?

- నీ మీడియానే చెల్లి వ్యక్తిత్వ హననం చేస్తుంటే పట్టించుకోవా జగన్?
- చిన్నాన్నను హత్య చేసిన వాడికి టికెట్ ఇవ్వడం ధర్మమేనా?
- జగన్‌కు వివేకా భార్య సౌభాగ్యమ్మ బహిరంగలేఖ



6లో

ఈ ఎన్నికలు రిజర్వేషన్లపై రెఫరెండం రేవంత్‌రెడ్డి తరువాయి 3లో

అరాచక పాలన అంతం మా కూటమి పంతం తరువాయి 2లో

వైసీపీ ఎదురీత తరువాయి 4లో

కల్వకుంట్ల సిద్ధాంతి ఎన్నికల పంచాంగం! తరువాయి 5లో

టీచర్లకు అండగా ఉంటా సుజనా చౌదరి తరువాయి 3లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 26, ఏప్రిల్ 2024

## భజనతో కాదు.. బాధ్యతతో ఐక్య వేదిక పనిచేస్తుంది

### ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ

**విజయవాడ,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక కౌన్సిల్ సమావేశం స్థానిక బందర్ రోడ్ లోని మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక" ఏర్పాటు చేసిన అంశాన్ని తెలియ చేస్తూ పరిష్కారమే లక్ష్యంగా "భజనతో కాదు 1. బాధ్యతతో, ఎస్.ఎల్.ఎస్, ఎ.పి.జి.ఎల్.ఐ బకాయిల చెల్లింపు. 1వ తేదీనే జీతాలు / పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయడం. ఎన్.ఎమ్.ఆర్. కంటింజెంట్/ కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్. పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ అమలు. మెరుగైన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇళ్ళస్థలాల కేటాయింపు.

టీచర్స్ యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సమస్యకి శాశ్వత పరిష్కారం – మెరుగైన విద్యావ్యవస్థ ఏర్పాటుకు చట్టబద్ధ చర్యలు.



పార్టీలతో కాదు– ప్రభుత్వంతో" అనే వివాదంతో పనిచేస్తున్న మన ఐక్యవేదికను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు కృషిచేయాల్సిన అవసరాన్ని ఐక్యవేదిక రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరై మన హక్కుల కోసం పనిచేసే ఒక మంచి వేదిక గా ఈ సమావేశాన్ని నిర్వహిస్తు మన్నారు .

**మా ఐక్యవేదిక ప్రధాన డిమాండ్లు**

సి.పి.ఎస్. / జి.పి.ఎస్. రద్దు – ఓ.పి.ఎస్. పునరుద్ధరణ. 12వ పి.ఆర్.సి. సత్వర అమలు – సకాలంలో డి.ఎ.ల చెల్లింపు. 25 వేల కోట్లకు పైగా ఉన్న పెండింగ్ పి.ఆర్.సి., డి.ఎ., గ్రామ / వార్డు సచివాలయం ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీసు రూల్స్ అమలు తదితర సంస్థాగత సమస్యలకు పరిష్కారం. ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. ఉద్యోగుల విలీన సమస్యల పరిష్కారం. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు. ఈ డిమాండ్లు సాధనకై ఈ ఐక్యవేదికకి ప్రతి ఒక్కరు పని చేస్తారని ఐక్యతతోనే సాధించుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్ కోచ్ చైర్మన్ కె హరికృష్ణ స్టీరింగ్ కమిటీ సభ్యులు పలువురు సమావేశంలో పాల్గొన్నారు.

## ఏపీలో ముగిసిన నామినేషన్ల ఘట్టం

- 25 ఎంపీ స్థానాలకు 555 మంది
- 175 అసెంబ్లీ స్థానాలకు 3084 మంది

**అమరావతి, మహానాడు:**
రాష్ట్రంలో ఎన్నికల నామినేషన్ ఘట్టం గురువారంతో ముగిసింది. మొత్తం 25 పార్లమెంటు స్థానాలకు 555 మంది అభ్యర్థులు 747 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

175 అసెంబ్లీ స్థానాలకు 3084 మంది అభ్యర్థులు 4,265 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

జగన్ పోటీచేసే పులివెందుల నుంచి 37, చంద్రబాబు పోటీ చేసే కుప్పం నుంచి 32, పవన్ పోటీ చేసే పిఠాపురం నుంచి 19, లోకేష్ పోటీ చేసే మంగళగిరి నుంచి 65, బాలకృష్ణ పోటీ చేసే హిందూపురం నుంచి 19, బీజేపీ చీఫ్ పురేందేశ్వరి పోటీ చేసే రాజమండ్రి పార్లమెంట్ నుంచి 22, కాంగ్రెస్ చీఫ్ షర్మిల పోటీ చేసే కడప పార్లమెంటుకు 42 నామినేషన్లు దాఖలయ్యాయి.

# కూటమి వైపే కొత్త ఓటర్లు!

(మొదటిపేజీ తరువాయి..)

అంటే గత చంద్రబాబు పాలనను చూసిన యువకులు–నిరుద్యోగులు– అప్పటి కొత్త ఓటర్లు.. ఇప్పుడు ఐదేళ్లలో జగన్ పాలనను పరిశీలిస్తూ, కొత్తగా నమోదయిన కొత్త ఓటర్ల సంఖ్య కోటి 10 లక్షల మంది అన్నది ఒక అంచనా.

గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు, అనేక కంపెనీలు ఏపీకి తరలివచ్చాయి. దానికోసం ఆయన కాళ్లకు బలపాలు కట్టుకుని పారిశ్రామికవేత్తల చుట్టూ తిరిగారు. చివరకు తన స్థాయి తగ్గించుకుని మరీ, వారిని తన కారులో ఎయిర్‌పోర్టు వరకూ వెళ్లి వీడ్కోలు పలికిన సందర్భాలు బోలెడు.

విశాఖ, విజయవాడ, మంగళగిరి, కర్నూలు, అనంతపురం వంటి ప్రాంతాల్లో జాతీయ–అంతర్జాతీయ పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీలు కుప్పలు తెప్పలుగా వచ్చాయి. ఫలితంగా ఉత్తరాంధ్ర–కోస్తా నిరుద్యోగ యువకులకు, బయట రాష్ట్రాలకు వెళ్లే పని తప్పింది. రాయలసీమ నిరుద్యోగులకు చెన్నై, బెంగళూరుకు వలస పోవాల్సిన పనిలేకుండా పోయింది. అమరావతి ప్రాంతంలో కొత్త భవన నిర్మాణాల వల్ల సివిల్ ఇంజనీర్లకు చేతినిండా పని ఉండేది.

కానీ వైసీపీ అధినేత జగన్ అధికారంలోకి రావడంతో, బాబు హయాంలో వచ్చిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా పక్క రాష్ట్రాలకు పరుగులు పెట్టడం ప్రారంభించాయి. ప్రధానంగా విశాఖలో బాబు హయాంలో వచ్చిన కంపెనీలన్నీ, దాదాపు పక్కరాష్ట్రాలకు వెళ్లిపోయాయి. గల్లా జయదేవ్‌కు చెందిన అమరరాజా కంపెనీ హైదరాబాద్‌కు తరలివెళ్లిన విషాదం. ఇలాంటి కంపెనీలు కోకొల్లలు.

ఏ పరిశ్రమలయినా ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి తరలిపోతే పాలకులు సిగ్గుపడి, దిద్దుబాటు చర్యలు చేపడతారు. కానీ ప్రభుత్వ సలహాదారు సజ్జల లాంటివారు మాత్రం ఆ కంపెనీలను మేమే వెళ్లమంటున్నామని వ్యాఖ్యానించారంటే, పాలనపై వారికున్న అవగాహన ఏమిటన్నది తేలిపోయింది. ఒక కంపెనీ కట్టే వివిధ పన్నులతో, సర్కారు ఖజానాకు వందలకోట్లు జమ అవుతాయన్న కనీస స్పృహ కూడా పాలకులకు లేకపోవడమే వింత.

ఇక బాబు హయాంలో హైదరాబాద్ నుంచి తరలివచ్చిన వందల స్టార్టప్ కంపెనీలన్నీ ..జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, అంతే వేగంగా హైదరాబాద్‌కు తరలివెళ్లిన వైనం. బాబు హయాంలో రియల్ఎస్టేట్ పంచకల్యాణి గుర్రంలా విస్తరించింది. ఫలితంగా వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి లభించింది. విజయవాడ, విశాఖ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు వంటి జిల్లాల్లో నివసించే నిరుద్యోగ యువకులకు, బాబు హయాంలో విస్తరించిన రియల్ఎస్టేట్ గొడుగు పట్టింది. కానీ జగన్ అధికారంలోకి రాగానే రియల్ఎస్టేట్ రంగం కుప్పకూలింది. ఫలితంగా ఏపీ నిరుద్యోగ యువత మళ్లీ పొట్టచేత పట్టుకుని హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వలస వెళుతున్న విషాద దృశ్యం. జగన్ అధికారంలోకి రాగానే దాదాపు 16 లక్షల మంది, తమ గ్యాస్ సిలెండర్లను హైదరాబాద్‌కు మార్చుకున్నారంటే.. జగన్ జమానా ఏ స్థాయిలో వలసకు కారణమవుతుందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదన్నది విశ్లేషకుల వ్యాఖ్య.ప్రధానంగా కొత్తగా ఓటు హక్కు పొందిన మహిళలు జగన్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు కనిపిస్తోంది.

'ఈసారి పొరపాటున ఖర్మకాలి మళ్లీ జగన్ వస్తే కృష్ణా జిల్లా వాళ్లు సూర్యాపేట నుంచి.. గుంటూరు జిల్లా వాళ్లు నాగార్జున సాగర్, మిర్యాలగూడ నుంచి, అనంతపురం వాళు బెంగళూరు వైపు, నెల్లూరు జిల్లా వాళ్లు చెన్నైకు వలస వెళ్లడం ఖాయం. ఇప్పటికే పెట్రోలు–డీజిల్ కోసం ఆ రాష్ట్రాలకు వెళ్లి కొట్టించుకుంటున్నారు. రేపు జగన్ వస్తే మొత్తం నిరుద్యోగ యువతనే, గంపగత్తగా ఆయా రాష్ట్రాలకు వలస వెళ్లడం ఖాయమ'ని ఐటీరంగ నిపుణుడొకరు విశ్లేషించారు.

ప్రధానంగా తాము పన్నుల రూపంలో కట్టిన డబ్బులను జగన్ తన ఓట్ల రాజకీయం కోసం పప్పుబెల్లాల మాదిరిగా పంచిపెట్టడాన్ని కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువత జీర్ణించుకోలేకపోతున్నారు. సంపద పంచడం గొప్పతనం కాదు. సృష్టించడమే గొప్ప. పునరుత్పాదనకు అవకాశం లేని పథకాలు ఎందుకు? జనాలకు పనికల్పించాలే తప్ప సోమరిపోతులను చేస్తే సమాజంలో చైతన్యం ఎక్కడినుంచి వస్తుంది? అప్పులు తీర్చడానికి మళ్లీ కొత్త అప్పులు చేసి,వాటిని మళ్లీ మాపై రుద్దితే అది పాలన అనిపించుకుంటుందా?" అని కొత్త ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.

ఈ ఐదేళ్లలో జగన్ సర్కారు చేసిన అప్పులు రోజూ రచ్చ అవడం కూడా కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువకులు, ఎన్డీయే వైపు చూసేందుకు కారణమవుతోంది. దీనికి జగన్‌కు అనుభవం లేకపోవడం, సరైన సలహాదారులు లేకపోవడం, ఎవరి సూచనలు వినకపోవడమే కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బూతులు మాట్లాడే వారిని మంత్రులుగా నియమించడాన్ని యువత, విద్యాధికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ప్రధానంగా సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టడం, తాగుబోతులను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేయడాన్ని విద్యాధికులు–నిరుద్యోగులు–కొత్త ఓటర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సచివాలయాన్ని తాకట్టు పెడితే తప్పేమిటన్న మాజీ మంత్రి కొడాలి నాని ప్రకటనపై యువకుల్లో ఆగ్రహం వ్యక్తమయింది. జగన్ మళ్లీ గెలిస్తే సులభ్ కాంప్లెక్సులనే కాదు, తమ ఇళ్లను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేస్తారన్న వ్యంగ్య వ్యాఖ్యలు వారి నుంచి బాహాటంగానే వినిపిస్తున్నాయి.

జగన్ అసమర్ధ నిర్వాకం వల్ల చివరకు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సైతం సక్రమంగా జీతాలివ్వలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'పాలకుడికి విజన్ ఉండాలి. ఆదాయం–ఖర్చుపై అవగాహన ఉండాలి. అభివృద్ధి–సంక్షేమం అనేవి సమాంతరంగా ఉండాలి. సంక్షేమానికి డబ్బు ఖర్చు పెడితే అభివృద్ధి ఆగిపోతుందన్న కనీస స్పృహ పాలకులకు ఉండాలి.

ఉదాహరణకు ఒక ప్రాంతంలో రోడ్లకు డబ్బు ఖర్చు పెడితే, అక్కడ భూమి విలువ పెరుగుతుంది. వ్యాపారాలు పెరిగి అది ఉపాధికి దోహదపడుతుంది. అది పాత సీఎం చంద్రబాబులో కనిపించిన విజన్. కానీ జగన్ అసలు ఆ రోడ్డు వేయడం వృధా. ఆ డబ్బును ఓట్ల కోసం పంచుదామన్న కోణం. జగన్ ప్రభుత్వంలో పనులుచేసిన కాంట్రాక్టర్లు అడుక్కుతింటున్నారు. ఎవరికీ బిల్లులు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో ఒక్క రోడ్డయినా బాగుందా? పనిచేయడానికి కాంట్రాక్టులెవరైనా ముందుకువస్తున్నారా?

అదే అనుభవం ఉన్న నేతకు, అనుభవం లేని నేతకు ఉన్న తేడా. ఒకసారి అవకాశం ఇస్తేనే జగన్ ఖజానాను ఊడ్చిపెట్టి అప్పులకుప్పగా మార్చారు. ఇంకో అవకాశం వస్తే రాష్ట్రంలోని ఇళ్లను కూడా తాకట్టుపెడతారేమో? ఆయన ఇంకోసారి సీఎం అయితే ఏపీలో వ్యాపారులు, ఉద్యోగులు, మాలాంటి నిరుద్యోగులు, పక్క రాష్ట్రాలకు పారిపోవడం ఖాయమని" విశాఖకు చెందిన ఓ నిరుద్యోగి విశ్లేషించారు.

మొత్తంగా గత ఐదేళ్లక్రితం కొత్తగా ఓటర్లుగా నమోదయిన యువకులు.. నేడు కొత్తగా నమోదైన యువ ఓటర్లు చంద్రబాబు–జగన్ పాలనాతీరుపై బేరీజు వేసుకుని.. అనుభవం లేని నాయకుడు పాలకుడయితే అప్పులు–అమ్మకాలు–తాకట్టు తప్ప మరేమీ చేయలేరన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఆ కారణంతోనే వారంతా ఎన్డీయే వైపు చూస్తునట్లు కనిపిస్తోంది.

# అరాచక పాలన అంతం మా కూటమి పంతం

- జగనాసుర రక్త చరిత్ర ఒక్క రోజు కూడా రాష్ట్రంలో ఉండటానికి వీలులేదు
- జగన్ ఛార్జ్ షీట్ విడుదల చేసిన కూటమి నేతలు
- జగన్ ఐదేళ్ల పాలన అవినీతి, అక్రమాలపై ఎన్డీయే కూటమి నేతలు ఛార్జ్ షీట్ విడుదల
- జగన్ ఐదేళ్ల పాలన అవినీతి, అక్రమాలపై కూటమి నేతల మీడియా సమావేశం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జనసేన ప్రధాన కార్యదర్శి శివశంకర్, బీజేపీ రాష్ట్ర ఎన్నికల సమన్వయ కర్త పేరాలశేఖర్ రావు, టీడీపీ కార్యాలయ ప్రధాన కార్యదర్శి అశోక్ బాబు, బిజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన అధికార ప్రతినిధి పి.గౌతమ్

**జగన్ రెడ్డి అంటేనే ఒక అబద్దాల కోరు : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

జగన్ రెడ్డి తన అధికారాన్ని కొనసాగించాలని, మరోసారి రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టాలని రాష్ట్ర ప్రజలను భ్రమలోకి తీసుకోవాలని. ఒక్కఛాన్స్ అంటూ అబద్దాలు చెప్పి, అస్యతాలు, అసాధ్యపు వాగ్దానాలతో ఎలా అధికారంలో వచ్చాడో మరలా రేపు మరో అబద్దపు మేని ఫెస్టోను విడుదల చేయడానికి జగన్ రెడ్డి సిద్ధం అయ్యాడు. ఎన్ని మాయ మాటలు చెప్పినా ఎన్ని అబద్దాలు చెప్పినా జనం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారు.


**వైసీపీ మేనిఫెస్టో అంతా బూటకం**
**జగన్ రెడ్డి అంటేనే ఒక అబద్దాల కోరు.**

జగన్ రెడ్డి ముందు పుట్టి తరువాత అబ్దం పుట్టింది. అబద్దం చెప్పడంలో అంతటి ఘనుడు జగన్ రెడ్డి. మద్యపాన నిషేధం చేసిన తరువాతే ఓటు అడుగుతానన్న జగన్ మద్యపాన నిషేధం చేశారా. మీరు అమ్మిన చవకబారు మద్యానికి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది తెలుగు మహిళల పుస్తెలు తెగాయి. వారంలో సీపీస్ రద్దు చేస్తామని చెప్పారు. ఏటా ఐదు లక్షల ఇళ్లు కడతానని చెప్పారు. మరి 99% ఎప్పుడు అమలు చేశారు.

అరాచకపాలన అంతం మా కూటమి పతంతం. జగనాసుర రక్త చరిత్ర పాలన ఇక ఒక్క రోజు కూడా ఉండటానికి లేదు. స్టేట్ టెర్రరిజాన్ని ప్రోత్సహించిన ఘనాపాటి జగన్ రెడ్డి. జగన్ రెడ్డిపాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. రాజ్యాంగం ఎగతాలి చేయబడింది. అందుకే జగన్ రెడ్డి మేనిఫెస్టో కంటే ముందే కూటమి ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తున్నాం. పనికిమాలిన ఛీఫ్ మినిస్టర్. అబద్దాల కోరు చీఫ్ రేపు మళ్లీ అబద్దాల మేని ఫెస్టోతో ముందుకు వస్తున్నాడు.

**స్వేచ్ఛ పూర్తిగా నశించింది: జనసేన ప్రధాన కార్యదర్శి. టి. శివ శంకర్**

అరాచక పాలన అంతం కూటమి పంతం. 98శాతం మేనిఫెస్టో అమలు చేసి మీ ముందుకు వస్తున్నానని జగన్ రెడ్డి అబద్దాల పర్వానికి తెరతీశాడు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇస్తే ఎంతో అద్భుతం సృష్టిస్తానని చెప్పిన దానికే నేడు ప్రజలు అనుభవిస్తున్నారు. మళ్లీ ఇంకోసారి ఆ అబద్దాల ట్రాప్ లో ఏపీ ప్రజలు పడకూడదనే నేడు కూటమి ప్రజలు ఛార్జ్ షీట్ ను విడుదల చేశారు. జగన్ పాలనలో స్వేచ్ఛ పూర్తిగా నశించింది. సమానవత్వం దహించింది. రాజ్యంగ ఉల్లంఘన, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన ప్రభుత్వం జగన్ రెడ్డిది. 130 సార్లు బటన్ నొక్కాను 2లక్షల 75 కోట్లు మీ ఖాతాలో వేశానని చెప్పి సుమారు 13 లక్షల కోట్లు అప్పు చేసి ఒక్క వ్యక్తిపై 3 లక్షల అప్పు భారం మోపాడు. ల్యాండ్, శ్యాండ్, మైన్ అంతా దోపిడీకి గురైంది. గత ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని తీసుకు వస్తే ఇసుకలోనూ కూడా అవినీతి పాల్పడిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానిదే...



**ఒక సిండికేట్ పాలన : బీజేపీ రాష్ట్ర ఎన్నికల సమన్వయ కర్త పేరాలశేఖర్ రావు .**

గత ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి ప్రభుత్వం అవినీతి అసమర్ధత, దుర్మార్గానికి ప్రతిబింభంగా నడిచింది. జగన్ రెడ్డి పాలనలో ఒక సిండికేట్ పాలననడిచింది. సిండికేట్ రాజ్యంగా మార్చి లక్షల కోట్ల దోపిడీకి జగన్ రెడ్డి పాల్పడ్డారు, ఇసుక, మట్టి, గంజాయి, రేషన్ బియ్యం తో అనేక రకాలుగా దోచుకున్నారు. జగన్ అవినీతికి అంతులేదు. పేదలు దళితులపై దాడులకు హద్దు లేదు. కేంద్రం ఎన్నో రకాలుగా సహకరించినా... రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. రాష్ట్రం అభివృద్ధి ఎక్కడ లేదు. పేదలక కనీస మౌలిక వసతులు కల్పించలేదు. పేదల సమగ్రాభివృద్ధికి పాటుబడలేదు. అందుకే జగన్ రెడ్డి అరాచకాలపై ఛార్జ్ షీట్ తెచ్చాం... దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం... ప్రజలు దాన్ని గమనించి వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి.

**సంకల్ప పత్రాన్ని విశ్వాస ఘాతుక పత్రంగా మార్చారు : బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్**

జగన్ రెడ్డి తన సంకల్ప పత్రాన్ని విశ్వాస ఘాతుక పత్రంగా మార్చారు. 99 శాతం హామీలను పూర్తి చేశానని ప్రజలను మభ్య పెడుతున్నాడు. మేని ఫెస్టోను విడుదలు చేస్తూ ఎవరైతే మేనిఫెస్టోలో ఉన్న అంశాలను అమలు చేయకపోతే కలర్ పట్టుకుని అడగాలని... ఒక వేల నేను గనక పూర్తి చేయకపోతే నాకు ఓటు వేయవద్దని చెప్పిన పెద్దమనిషి జగన్ రెడ్డి. జగన్ రెడ్డి పాలన పారదర్శక. ఆర్థిక ఉగ్రవాదం, చెల్లించిన బిల్లులు ఎటు వెళ్లినవో తెలియని పరిస్థితి ఉంది ఏఏ జీవోలు దేనికి విడుదల చేశారో తెలియదు.

రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మర్చారు. ల్యాండ్, శ్యాండ్, వైన్ మాఫియాకు కేరాఫ్‌గా మార్చారు. విచ్చల విడిగా రాష్ట్రాన్ని దోచుకున్నారు. నాసిరకమైన మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. దీనికి జగన్ రెడ్డి ఏ చొక్కా కాలర్ పట్టుకుని అడగాలి.

అమరావతే రాజధాని అని స్పష్టంగా చెప్పాడు కలాట ఆడి ప్రాంతాల మధ్య వద్వేషం రెచ్చగొట్టాడు. 2021 డిసెంబర్ లోపు పోలవరాన్ని పూర్తి చేస్తానని మాటతప్పాడు. పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని పందికొక్కులు మెక్కినట్లు మెక్కారు. పెదలకివ్వాల్సిన బియ్యాన్ని విదేశాలకు తరలించారు. 30 లక్షల ఇళ్లు పూర్తి చేసి తాళాలు మీ చేతుల్లో పెడతానని చెప్పి మోసం చేశారు. గత ప్రభుత్వం పూర్తి చేసిన పాతిక లక్షల ఇళ్లను ఈ రోజుటికి ఇవ్వలేదు. జల్ జీవన్ కింద నిధులిస్తే ఆ నిధుల్ని డైవర్ట్ చేశారు. రాష్ట్రాన్ని దోచుకునే కార్యక్రమం తప్ప మరొకటి లేదు.

99 శాతం కాదు కదా.. 15 నుంచి 20 శాతం హామీలు కూడా అమలు చేయలేదు. ఏ విధంగా నమ్మకద్రోహం చేశావో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. ప్రజలు కూడా గమనించాలి. అబద్ధాలతో, అసంబద్ధ వాగ్దానాలతో అలవిగాని హామీలిచ్చి ప్రజల్ని మోసం చేశారు. రాబోయే రోజుల్లో త్రిమూర్తుల్లాగ మూడు పార్టీలు మీ ముందుకు వస్తున్నాయి. రథ చక్రాల్లా ఢిల్లీలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలతో అభివృద్ధి తోటి ముందుకు తీసుకెళ్తారు. జగన్ కు బుద్ధొచ్చేలా ప్రజల నిర్ణయం ఉండాలని ఈ ఛార్జిషీట్ విడుదల చేయడం జరిగింది.

**750 వాగ్దానాలు చేశాడు : అధికార ప్రతినిధి పి. గౌతమ్ (జనసేన)**

జగన్ హిట్లర్ కన్నా మించిపోయాడు. ప్రబగండం ప్రాపకం చేసే వ్యక్తి గ్లోబెల్ లా జగన్ ప్రవర్తించాడు. ఓడిపోతున్న విషయం తెలిసి కూడా గెలుస్తున్నామని ప్రజల్ని నమ్మించడమే ఆయన పని, జగన్ పని. ముఖ్యమంత్రికి ఏ మంత్రులతో పని లేదు. ఆయనకు ఆయనే గ్లోబెల్ ప్రచారం చేస్తుంటాడు. నేను 99 శాతం వాగ్దానాలు నెరవేర్చానని గ్లోబెల్ ప్రచారం చేసుకుంటుంటాడు. నేను సక్సెస్ అయ్యానని అందరితో చెప్పుక తిరుగుతుంటాడు. ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చానని డప్పు కొట్టుకుంటున్నాడు. జగన్ పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుంచి అధికారంలోకి వచ్చే వరకు 750 వాగ్దానాలు చేశాడు.

ప్రతి నియోజకవర్గంలో నడిచిన ప్రతి చోట వాగ్దానాలు చేస్తూ వచ్చాడు. కనీసం 20 శాతం కూడా పూర్తి చేయలేదు. ఈ విషయం సాక్ష్యాధారాలతో సహా ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం, బీజేపీ, జనసేన కలిసి ప్రజా కోర్టులో ఎన్డీయే ఛార్జి షీట్‌ని ప్రజల ముందుకు తెస్తున్నాం.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరిగిన అన్యాయాలను రాష్ట్రంలో గుర్తు పెట్టుకోవాలి. సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లను ముఖ్యమంత్రి దారి మళ్లించారు. నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని చెప్పి నమ్మబలుకుతున్నారు. అందరూ కలిసి జగన్ చెంప ఛెళ్లుమనిపించి ఇంటికి పంపుతారు.

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 26, ఏప్రిల్ 2024

# నా చెల్లెళ్లు.. నాన్న శత్రువులతో చేతులు కలిపారు

- అవినాష్ ఏ తప్పు చేయలేదు
- నేను బలంగా నమ్మబట్టే మరలా టికెట్ ఇచ్చా
- వివేకా చిన్నాన్నకు రెండో వివాహం ద్వారా సంతానం ఉన్నది వాస్తవం కాదా?
- వీళ్లా వైఎస్సార్ వారసులు?
- పులివెందులలో సీఎం జగన్



పులివెందుల, మహానాడు:

చాలాకాలం తర్వాత తన చిన్నాన్న వివేకా హత్య నేపథ్యం గురించి సీఎం జగన్ పెదవి విప్పారు. ఆ సందర్భంలో తనపై తిరుగుబాటు చేసిన చెల్లెళ్లపైనా నిర్మొహమాటంగా విమర్శల వర్షం కురిపించారు? వీళ్లా వైఎస్ వార సులు అని నిలదీశారు. అవినాష్‌రెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని నమ్మినందుకే తాను మళ్ల టికెట్ ఇచ్చానని ప్రకటించారు.

నాన్నగారిపై కక్షతో, కుట్రపూర్వకంగా కేసులు పెట్టింది ఎవరు?. వైఎస్సార్ పేరును ఛార్జిషీట్‌లో పేర్కొంది ఎవరు?. వైఎస్సార్ కీర్తి ప్రతిష్టలను చెరిపేయాలని, వైఎస్సార్ సీపీకి పేరు దక్కవద్దని, విగ్రహాలు తొలగిస్తామని చెబుతున్నవాళ్లు, ఆ పార్టీలతో చేతులు కలిపినవాళ్లు వైఎస్సార్ వారసులా?.

పసుపు చీరలు కట్టుకుని వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపిన వాళ్లు, ఆ పార్టీలో చేరిన వాళ్లా వైఎస్సార్ వారసులు?. వైఎస్సార్ పేరు కనబడకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నించింది. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా?. హోదాను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? కాంగ్రెస్‌కు ఓటేస్తే బాబుకి ఓటేసినట్లు కాదా?.

నాన్న శత్రువులతో చేతులు కలిపారు నా చెల్లెలు. నాన్న మరణం తరువాత కడప, పులి వెందుల గురించి నా ప్రభుత్వం తప్ప ఏ ప్రభుత్వమైనా పట్టించుకుందా?



# ఈ ఎన్నికలు రిజర్వేషన్లపై రెఫరెండం


- కావాలంటే కాంగ్రెస్...వద్దంటే బీజేపీకి ఓటేయండి
- ఆర్ఎస్ఎస్ భావజాలంతో మోదీ కుట్ర
- కాషాయ పార్టీ క'మండల్' ఉద్యమం
- డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఆదాని, ప్రధాని
- 14 మంది ప్రధానులు చేసిన అప్పుకంటే
- మోదీ ఒక్కడే పదేళ్లలో డబుల్ 113 లక్షల కోట్లు చేశాడు
- నల్లధనం తెస్తామని పది పైసలు కూడా తేలేదు
- దేవుడు పేరు చెప్పి అగరబత్తీలపైనా జీఎస్టీ వేశాడు
- 20 కోట్ల ఉద్యోగాలని చెప్పి 7 లక్షలే ఇచ్చాడు
- పదేళ్ల బీజేపీ వైఫల్యాలు, కుట్రలపై రేవంత్‌రెడ్డి ఛార్జిషీట్

హైదరాబాద్, మహానాడు:

గాంధీభవన్‌లో పదేళ్ల బీజేపీ పాలనలో వైఫల్యాలు, కుట్రలపై గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ వైఫల్యాలు, కుట్రలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ పదేళ్లలో కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. రైతుల పోరాటంతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న మోదీ... పార్లమెంట్ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభు త్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తోంది..చేనేత నుంచి కుటీర పరిశ్రమల వరకు జీఎస్టీ పేరుతో దోపిడీకి పాల్పడుతోంది. అగ్గి పెట్టె, సబ్బు బిల్ల, అగర్ బత్తీలపై కూడా జీఎస్టీ విధించారు. దేశ ప్రజలపై రూ.168 లక్షల కోట్ల అప్పుల భారం మోపారు. పదేళ్లలో రూ.113 లక్షల కోట్లు అప్పులు తెచ్చి భారతదేశాన్ని తాకట్టు పెట్టారు. 60 ఏళ్లు కాంగ్రెస్ కూడబెట్టిన ఆస్తులను మోదీ పదేళ్లలో కార్పొరేట్‌లకు కట్టబెట్టారు. 14 మంది ప్రధాన మంత్రులు చేసిన అప్పుల కంటే మోదీ ఒక్కడే డబుల్ అప్పులు చేశాడు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు అన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు అమ్మేశాడు. పదేళ్ల మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం. నల్లధనం తెస్తానన్న మోదీ పది పైసలు కూడా తేలేదు. 55 రూపాయల పెట్రోల్ మోదీ వచ్చాక 110 చేశాడు. దేవుడి పేరు చెప్పే బీజేపీ అగరబత్తీలపై కూడా జీఎస్టీ వేశాడు. చిన్న పిల్లల పెన్సిల్, రబ్బర్‌లపై కూడా జీఎస్టీ వేశాడు. దేశాన్ని తప్పకుండా ఎక్స్ రే తీస్తాం.

### రిజర్వేషన్ల రద్దు కోసం కుట్ర

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర చేస్తోంది.. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ ఎజెండా..ఆర్ఎస్సెస్ భావజాలాన్ని, విధానాన్ని బీజేపీ అమలు చేస్తోంది..ఆరెస్సెస్ ఆలోచన ను దేశంపై రుద్దాలనే కుట్ర చేస్తోంది. వంద సంవత్సరాల్లో రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఆరెస్సెస్ కంకణం కట్టుకుంది. రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్ల మెజారిటీ సాధించాలని ప్రయత్నిస్తున్నారు. 2025లోగా రిజర్వేషన్లను రద్దు చేయాలనే విధానంతో ఆరెస్సెస్ ఉంది. మొండిగా వ్యవహరించి అయినా సరే రిజర్వేషన్లు రద్దు చేయాలని మోదీ కుట్ర చేస్తున్నారు. ఇందుకు 2/3వ వంతు మెజారిటీ సాధించాలని పన్నాగాలు పన్నుతున్నారు. జనాభా దామా షా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించారు. అందుకే దీన్ని అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది. కాంగ్రెస్‌పై విష ప్రచారం చేసి ఎలాగైనా గెలిచి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతాం.. ఓబీసీ రిజర్వేషన్లు 27 శాతాన్ని 50 శాతానికి పెంచుతారు అనే బీజేపీ భయం. మండల్ ఉద్యమానికి వ్యతిరేకంగా బీజేపీ కమండల్ ఉద్యమాన్ని తెచ్చింది. బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్లు తీసేయడానికి ఉపయోగపడుతుంది. కొందరు స్థానిక రాజకీయాల కోసం రిజర్వే షన్లు తీసేయడానికి సిద్ధమైన బీజేపీకి మద్దతు ఇస్తున్నారు. రిజర్వేషన్లు కావాలా? వద్దా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండం. రిజర్వేషన్లు ఉండాలి అనేవాళ్లు కాంగ్రెస్‌కు, వద్దు అనేవాళ్లు బీజేపీకి ఓటేయండి. బీజేపీకి వేసే ప్రతిఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్లే.. వర్గీకరణ కోసం కొట్లాడిన వారు కూడా ఇప్పుడు బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో తెలియడం లేదు. రిజర్వేషన్లు వద్దు.. రిజర్వేషన్లు రద్దు అనుకుంటే మీరు బీజేపీకి మద్దతు ప్రకటించండి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వైపు నిలబడొద్దు. ఈ ఎన్నికలు రిజర్వేషన్లు వర్సెస్ రిజర్వేషన్లు రద్దుపై జరుగుతాయని తెలిపారు. మోదీ దేశాన్ని మోసం చేశాడు. డబుల్ ఇంజిన్ అంటే ఆదాని, ప్రధాని. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం మార్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసాయం రఘురామరెడ్డి

# నెల్లూరు రూరల్ డీఎస్పీని బదిలీ చేయాలి

- ఎన్నికల విధుల నుంచి తపించండి
- సీఎం ఓఎస్డీ బంధువునంటూ బెదిరిస్తున్నారు
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వర్ల రామయ్య లేఖ



విజయవాడ, మహానాడు:

నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధి కారి ముకేష్‌కుమార్ మీనాకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య గురువారం లేఖ రాశారు. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి ఓఎస్డీగా పనిచేస్తున్న నీలకంఠరెడ్డికి దగ్గర బంధువని. ఆయన మాట మేరకు వైకాపాకు అనుకూలంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. వైకాపా ఎన్నికల ప్రచా రానికి అనాధికారికంగా కూడా అనుమతులిస్తూ, టీడీపీకి చట్టబద్ధంగా అనుమతులు కోరిరా ఇబ్బందులు పెడుతున్నారని వెల్లడిరచారు. ఎవరైనా ప్రశ్నిస్తే తన బంధువు సీఎం ఓఎస్డీ అని, నన్నెవరూ ఏమి చేయేలేరని ఎదురుదాడి చేస్తున్నారని లేఖలో వివరించారు. ఆయన పదవిలో కొనసాగితే ఎన్నికలు సజావుగా జరగవని, వెంటనే బదిలీ చేసి ఎన్నికల విధులకు దూరంగా పెట్టాలని కోరారు.

# గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకే కేటాయించాలి

- ఎన్నికల సంఘానికి టీడీపీ నేతల విజ్ఞప్తి

విజయవాడ,మహానాడు:

రాష్ట్రంలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో గ్లాసు గుర్తును జనసేన పార్టీకి తప్ప వేరే ఏ ఇతర పార్టీలకు గానీ, స్వతంత్ర అభ్యర్థులకు గానీ కేటాయించవద్దని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోష్న, టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ....2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకు కేటాయించాలి. మిగిలిన 154 అసెంబ్లీ స్థానాలు, 23 ఎంపీ స్థానాల్లో గ్లాసు గుర్తును ఏ ఇతర రాజకీయ పార్టీలకు గానీ, స్వతంత్ర అభ్యర్థులకు గానీ కేటాయించవద్దు. 2019 ఎన్నికల్లో జనసేనకు రాష్ట్ర ఎన్నికల సంఘం గ్లాసు గుర్తును కేటాయించింది. ఆ ఎన్నికల్లో జనసేన 1 అసెంబ్లీ స్థానాన్ని గెల్చుకుంది. 6.75 శాతం ఓట్లు వచ్చాయి.

కాబట్టి ఈ ఎన్నికల్లో కూడా గ్లాసు గుర్తును జనసేనకే కేటాయించాలి. 2008 సుబ్రమణ్యస్వామి / కేంద్ర ఎన్నికల సంఘం కేసులో ఇలాంటి పరిస్థితులు వచ్చినపుడు ఒక గుర్తును



మరొకరికి కేటాయించవద్దని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. 2013 పీపుల్స్ యూనియన్ సివిల్ ఫర్ లిబర్టీ యూనియన్ / కేంద్ర ప్రభుత్వం కేసులో సైతం సుప్రీం కోర్టు ఇదే రకమైన ఆదేశాలిచ్చింది. కాబట్టి గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకు మాత్రమే కేటాయించాలని ఈసీకి టీడీపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘాన్ని సైతం ఆశ్రయించినట్లు వారు తెలిపారు.






# టీచర్లకు అండగా ఉంటా...

- విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:

నియోజకవర్గంలోని టీచర్లు అందరికీ అండగా నిలబడతానని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాల కోసం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తానని అన్నారు. ప్రచారంలో భాగంగా చిట్టి నగర్ గౌతమ్ విద్యాసంస్థలను గురువారం సుజనా సందర్శించారు. సుజనాకు గౌతమ్ విద్యాసంస్థల డైరెక్టర్ లయన్ ఎన్ సూర్యారావు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా టీచర్ల సమస్యలను సుజనా తెలుసుకుని సలహాలు సూచనలు స్వీకరించారు. నియోజకవర్గ టీచర్లందరికి అండగా నిలబడతానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుంటేనే ఉన్నత స్థానానికి ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్ తరాల కోసం డిజిటల్ విద్యను ప్రోత్సహించి విద్యా వ్యవస్థలో మార్పునకు కృషి చేస్తానన్నారు.

ఇటీవల పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన గీతాంజలి, తేజ కుమార్‌ను సుజనా అభినందించారు. వారి ఉన్నత విద్యకు సహకారిస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో విద్యారంగంతో పాటు అన్ని రంగాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. టీచర్ల సంక్షేమం కోసం భవిష్యత్ తరాల ఉన్నతి కోసం ఎన్డీఏ కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుజనా చౌదరి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా ఉంటూనే సొంత ట్రస్టు ద్వారా వేల మంది విద్యార్థులకు సుజనా ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందించి వారి ఉన్నత భవిష్యత్తు కోసం పాటు పడ్డారని టీడీపీ సీనియర్ నేత నాగుల్ మీరా అన్నారు. సుజనాలాంటి నేతను పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

టీచర్ల సమస్యలను పరిష్కరిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పాటునందిస్తామన్న సుజనాకే తమ మద్దతు ఉంటుందని లయన్ ఎన్ సూర్యారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైలా సోమి నాయుడు, జనసేన నాయకులు బాడిత శంకర్, టీడీపీ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, లయన్ ఉపేంద్ర, బీ ఎస్ కే పట్నాయక్, బెవర జోగేశ్వరరావు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐబి మాజీ చీఫ్‌పై

# రెడ్ కార్నర్ నోటీసు?

- ఇప్పటికే ప్రభాకర్ రావుపై లుక్ అవుట్ నోటీసులు జారీ
- లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో రెడ్ కార్నర్ నోటీసు
- అరెస్ట్ అయిన పోలీసులపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు నమోదు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు..




హైదరాబాద్:

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభాకర్ రావుపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు పోలీసులు. ఇప్పుడు రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారనే ప్రచారం జరగడం ఈ కేసులో కీలకంగా మారింది.

ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారని తెలుస్తోంది.

అమెరికాలోని టెక్సాస్‌లో ప్రభాకర్ రావు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరు నెలల విజిటింగ్ వీసా మీద ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లినట్లు గుర్తించారు పోలీసులు. ఇప్పటికే రెండు నెలలు పూర్తయిన నేపథ్యంలో ప్రభాకర్ రావు నాలుగు తరువాత ఇండియాకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు కేసులో సాక్ష్యాలను బట్టి విచారణను వేగవంతం చేశారు పోలీసులు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సంచలన పరిణామం కూడా చోటు చేసుకుంది. అరెస్ట్ అయిన పోలీసులపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు నమోదు చేశారు. దేశ భద్రతకు సాఫ్ట్‌వేర్ ద్వారా ముప్పు వాటిల్లేలా చేస్తే వారిపై ఈ సైబర్ టెర్రరిజం కేసులు నమోదు చేస్తారు. అలాంటి ఐటీ యాక్ట్ 66(F)ను ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రయోగిస్తున్నారు పోలీసులు.

ఐటీ యాక్ట్ సెక్షన్ 66(F) జోడీ కోర్టులో మెమో దాఖలు చేశారు. సెక్షన్ 66(F) కింద కేసు ప్రూఫ్ అయితే జీవిత ఖైదీగా శిక్ష పడే అవకాశం ఉంది. ఇప్పటికే ఐటీ యాక్ట్ 70 కింద కేసు నమోదు చేశారు. ఐటీ యాక్ట్ 70లో 10 సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది. తాజాగా ఐటీ యాక్ట్ సెక్షన్ 66(F) కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ఫోన్ ట్యాపింగ్‌తో సైబర్ టెర్రరిజానికి పాల్పడినట్లు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. అయితే, ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 26, ఏప్రిల్ 2024

# మేం చేసేది వ్యభిచారం.. మరి మీరు చేసేది?



**ఓ వేశ్య ఆవేదన ...**
మంచం మీద లేని కులం
కంచం మీద ఎందుకు మానవ ... –
మన వాళ్ళు పక్కనే ఉండాలి
పక్కలో మాత్రం ఎవ్వరైనా ఉండాలి

మేము డబ్బులు తీస్కొని
మీకు సుఖాన్ని ఇస్తున్నాం
మీరు డబ్బులు తీస్కొని
ఓట్లు వేసి రాజకీయ రాబందులకు
అమ్ముడుపోయి వాళ్ళకి సుఖాన్ని ఇస్తున్నారు
మీరు మి జీవితాన్ని అమ్ముకుంటున్నారు
మేము మా జీవితం కోసం అమ్ముడుపోతున్నాము
మీరు నోటు కోసం అమ్ముడుపోతున్నారు
మేము పొట్టకూటికోసం అమ్ముడు పోతున్నమూ
మేం చేస్తుంది వ్యభిచారం మరి మీరు చేస్తుంది ఏంటి...?
నోటు మా జీవితానికి ఆధారం...
అదే నోటు మీ జీవితానికి అంధకారం..
నోటు కోసం ఓటుని అమ్ముకున్న మీరు
నీతులు చెప్పడం ఏంటో మరి?

**- మందడపు కృష్ణ**

## తరుణం ప్రకారం వచ్చే పండ్లు:

ఇది సీమ చింత కాయల,
తాటి ముంజల, మామిడి కాయల, మామిడి పండ్ల, ఈత పండ్ల తరుణం.
చింత చిగురు వచ్చే సమయం. చింత చిగురు పప్పు ఆరోగ్యానికి చాలా
శ్రేష్ఠ మయినది. చింత చిగురును వేయించి
పచ్చడి కూడా చేసుకొన వచ్చును. చింత చిగురులో
విటమిన్స్, పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయి.
జ్యేష్ఠ, ఆషాఢ మాసాలలో
నేరేడు పండ్లు వస్తాయి.
నేరేడు పండ్లు షుగర్ నియంత్రణకు దోహద పడతాయి.
ఋతువు లేదా తరుణం
ప్రకారం వచ్చే కాయలను,
పండ్లను భుజించాలని
శాస్త్ర పరంగానూ, వైజ్ఞానికంగానూ చెప్పబడుతున్నది.

**- చింతపల్లి వెంకటరమణ**

# జగన్ పాలనతో జనం విసిగిపోయారు

- చంద్రబాబు నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూపు
- 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ

**రాజమహేంద్రవరం:**

ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ అన్నారు.

స్థానిక 38వ డివిజన్‌లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు.



ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ మాట్లాడుతూ ఐదేళ్ల సైకో జగన్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీకి ఓటేస్తే విధ్వంసమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు.



# ఇందిరమ్మ పాలనలో వెలుగుల ప్రస్థానం

- యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు తాజాగా పర్యావరణ అనుమతులు
- డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు చొరవతో నిర్మాణంలో పెరిగిన వేగం

**హైదరాబాద్, మహానాడు:**

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, అశ్రద్ధ మూలంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆ పరిస్థితి నుంచి వెలుగుల వైపు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను నడిపించేందుకు భట్టి విక్రమార్క నడుం బిగించారు. 2023 డిసెంబర్ 7న ప్రమాణా స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంటు నిర్మాణాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు.

గత పాలకుల వైఫల్యాల వల్ల నిలిచిపోయిన పనుల గురించి తెలుసుకొని యుద్ధప్రాతిపదికన ఆపనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించారు. నేరుగా పవర్ ప్లాంట్ ను సందర్శించి అధికారులతో సమీక్షించారు. గత మూడు నెలల కాలంలో పలుమార్లు సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షలు జరిపి పనుల్లో వేగం పెంచిన ఫలితంగా కేంద్రంలో పెండింగ్లో ఉన్న పర్యావరణలు అనుమతులు మంజూరయ్యాయి. భట్టి విక్రమార్క చొరవతో సాధించిన అనుమతుల వల్ల ఇందిరమ్మ పాలనలో వెలుగుల ప్రస్థానం మొదలైంది.

50% విదేశీ బొగ్గు, 50% స్వదేశీ బొగ్గుతో దామరచర్లలో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని 2017 జూన్ 15న నాటి ప్రభుత్వం కేంద్ర నుంచి పర్యావరణ అనుమతులు సాధించింది. ఒప్పం దానికి భిన్నంగా నూరు శాతం స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తికి ఏర్పాటు చేసింది. మార్చిన టెక్నాలజీతో పర్యావరణం దెబ్బ తింటుందని స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేశాయి. టెక్నాలజీకి అనుగుణంగా అనుమతులు పొందాలని 2022 సెప్టెంబర్ 30న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించి, అనుమతులు నిలిపేసింది.

2023 డిసెంబర్ 6 వరకు అధికారంలో ఉన్న గత పాలకులు పర్యావరణ అనుమతులు సాధించేందుకు ఎలాంటి చొరవ చూపలేదు. దీంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క పట్టు పట్టి మారిన టెక్నాలజీకి అనుగుణంగా అనుమతులు సాధించేందుకు మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజానీకాన్ని సమన్వయం చేసుకోని ఈ సంవత్సరం ఫిబ్రవరి 20న మరో సారి ప్రజాభిప్రాయసేకరణ విజయవంతంగా పూర్తి చేయించారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచించిన షరతులు అన్నిటిని పూర్తిచేసి రెండు నెలల కాలంలోనే అనుమతులు సాధించారు. ఫలితంగా 2025 ఫిబ్రవరి నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అడ్డంకులు తొలగిపోయాయి. పర్యావరణ అనుమతులు రావాడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈసందర్భంగా డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు.

# వెర్రి నవ్వులు, పిచ్చి నవ్వులతో కూర్చున్న జగన్

- వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో పరువు పోగొట్టుకున్న జగన్ రెడ్డి
- తెలుగులో అడిగినా కూడా సమాధానం చెప్పలేక తెల్లముఖం వేసిన వైనం
- పరువు పోతుందని గూగుల్‌లో వెతుక్కోవాలని కవర్ చేసిన సజ్జల భార్గవ్
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న

**మంగళగిరి,మహానాడు:**



తెలుగులో అడిగిన ప్రశ్నకు కూడా జగన్ రెడ్డి సమాధాన చెప్పలేక తెల్లముఖం వేయడం. వెర్రినవ్వులు, పిచ్చినవ్వులతో చూడటం.. ఎక్కడ పరువు పోతుందో అని సజ్జల భార్గవ్ రెడ్డి దాన్ని కవర్ చేయడం చూస్తే ఇటువంటి అసమర్థ ముఖ్య మంత్రి పాలనలో ఉండటం చాలా బాధాకరంగా ఉందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు.

వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో ఒక అమ్మాయి అడిగిన ప్రశ్నకు జగన్ తెల్లముఖం వేశాడు. తెలుగులో అడిగిన ప్రశ్నకు కూడా జగన్ రెడ్డి సమాధానం చెప్పలేకపోయాడు. పక్కన ఉన్న సజ్జల భార్గవ్ రెడ్డి ఏదో చెప్పాలని ప్రయత్నించినా జగన్ రెడ్డికి అర్థం కాక వెర్రి నవ్వులు, పిచ్చి నవ్వులతో కూర్చుకున్నాడు. సమాధానం చెప్పకుంటే పరువు పోతుందని భయపడి సింపుల్ గా జగన్ రెడ్డి హిస్టరీని గూగుల్ లో వెతుక్కోమని చెప్పటం సిగ్గుచేటుగా ఉంది. జగన్ రెడ్డి గురించి ఆ అమ్మాయి అడిగిన ప్రశ్నకు తాను గూగుల్ లో వెతికిందో లేదో కాని.. జగన్ రెడ్డి ఎంత పెద్ద పారిశ్రామిక వెత్తో ఎంత పెద్ద ఆర్థిక సంస్కరణవంతుడో అని గుగుల్లో వెతికితే... చాంతాడంత లిస్ట్ వచ్చింది.

ఏం లిస్ట్ వచ్చిందంటే. జగన్ రెడ్డి పెట్టిన సెల్ కంపెనీల లిస్ట్ వచ్చింది. జగన్ పై ఉన్న సీబీఐ ఈడీల ఛార్జ్ సీట్ ల లిస్ట్ వచ్చింది. 2004 తరువాత జగన్ రెడ్డి ఎన్ని వేల కోట్లు గడించారో అనే లిస్ట్ వచ్చింది. ఇటువంటి హిస్టరీలు అన్నీ వచ్చాయి కాని.. ఏ రకమైనా కంపెనీలు పెట్టాడు, ఎక్కడ పెట్టాడు. ఏం అభివృద్ధి చేశాడో గూగుల్ కూడా సమాధానం చెప్పలేకపోయింది. జగన్ రెడ్డి తన తండ్రి అధికారంలో ఉండగా 64 సెల్ కంపెనీలతో అవకతవకలు పాల్పొడ్డారు. ఆ సెల్ కంపెనీలు ఏంటో సీబీఐ ఎప్పుడో బయట పెట్టింది. 2014 నుండి 2019 వరకు ఒక్క సెల్ కంపెనీ కూడా ఏర్పాటు చేయలేదు. 2019 –2024 లో మళ్లీ సెల్ కంపెనీలు ఏర్పాటు చేశాడు. కొన్ని చూస్తే శిరిడీ సాయి ఎలక్ట్రీకిల్, ఇండోసోల్ లాంటివి.

జగన్ కు ఎంట్రప్రెన్యూర్ అంటే స్పెల్లింగ్ అయినా తెలుసా.? 2004 ముందు ఉన్న ఇంటిని అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్న జగన్ కుటుంబం ఉంది. 2004 తరువాత వేల కోట్లు ఆస్తులను ఎలా గడించారు. అంత తక్కువ సమయంలో వేల కోట్లు ఆస్తులు ఎలాయి వచ్చాయని సాక్షత్తు సుప్రీం కోర్టు ప్రశ్నించింది. 10 ఏళ్లలో వేల కోట్లు ఎలా సంపాధించారు అంటూ 2012లో బెయిల్ పిటిషన్ ను కొట్టేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.

ఆ అమ్మాయి అడిగినట్లు ఎంట్రప్రెన్యూర్ స్కిల్స్ అంటే దోచుకోవడంలో జగన్ రెడ్డి పీహెచ్డీ చేసి స్కిల్ అని అనుకోవాలేమో. జగన్ రెడ్డి పై సీబీఐ 12 ఛార్జ్ షీట్లు దాఖలు చేసింది. ఈడీ మరో 2 ఛార్జి షీట్లను దాఖలు చేసింది. వీటన్నింటిలో ఏరకంగా జగన్ రెడ్డి దోచుకున్నదో కనిపిస్తుంది.

సజ్జల భార్గవ్ రెడ్డి స్క్రిప్ట్ ఇచ్చి ఆ అమ్మాయి అడిగిందో... లేదా తెలియక అడిగిందో కాని దానికి కూడా సమాధానం చెప్పలేని దౌర్భాగ్య స్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడు. జగన్ రెడ్డికి ప్రశ్న అర్థం కాక సమాధానం చెప్పలేదా. తనలో తాను నవ్వుకున్నాడంటే.. తానేంటి ఎంట్రప్రెన్యూర్ ఏంటి తాను చేసింది అన్ని దొంగతనాలు, ఆర్థి నేరాలే కదా... తాను ఎక్కడ ఎంట్రప్రెన్యూర్ అనుకుంటాడు కదా జగన్ రెడ్డి. అలా అనుకోకుంటే మరి ఎందుకు ఆ అమ్మాయి అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. తెలుగులో అడిగినా కూడా అర్థకం కాక చెప్పలేదా.?

ఒక ఆర్థిక నేరస్తుడు ... బయటకు వచ్చి యువతను ఉద్దరిస్తానని రాష్ట్రాన్ని భాగు చేస్తానంటే జగన్ రెడ్డి చెప్పే కట్టు కథలు పిట్ట కథలు ఎవరు వింటారు? ఎవరు నమ్ముతారు. ఐదు సంవత్సరాల్లో స్కిల్ డెవలప్ మెంట్ ను అటకెక్కించారు. స్వయం ఉపాధి రూణాలను అటకెక్కించారు. ఎక్కడ కూడా యువతకు ప్రయోజన కరమైన ఆలోన చేయలేదు.

అనుక్షణం కూడా కేవలం మద్యం ఎలా సప్లై చేద్దాం, గంజాయి ఎలా సప్లై చేద్దాం, రాష్ట్రంలో హింసను ఎలా ప్రేరేపిద్దామా ? రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులను ఎలా తాకట్టు పెడదామా? జనాలను ఎలా దోచుకుందామా అనే ఆలోచనలే జనగన్ కు ఉన్నాయి. ఎక్కడా కూడా ఎంట్రప్రెన్యూర్ సిప్ డెవలెప్ మెంట్ కాని విద్యార్థులకు సంబంధించిన స్కిల్ డెవలప్ మెంట్ ఆలోచనలు ఏనాడు జగన్ చేయలేదు జగన్ రెడ్డిని ఏరకంగా ఒక పారిశ్రామిక వేత్త అని మనం చెప్పలేం.

జగన్ ఏరోజు చూసినా ప్రజలను దోచుకోవడం దోచుకున్న సొమ్ము దాచుకోవడమే చేశాడు. ఎప్పుడూ ప్రజలకు మంచి చేయాలేదు. ఎన్నో ప్యాలెస్ లు కట్టుకున్నాడు. తన వెనక ఎంతో సంపదను సృష్టించుకున్నాడు. కాని రాష్ట్రానికి సంపద సృష్టించడంలో జగన్ రెడ్డికి జీరో మార్కులు ఇవ్వోచ్చు. నిన్న ఒక అమ్మాయి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక జగన్ రెడ్డి తెల్లముఖం వేయడం చూస్తే ఇలాంటి అసమర్థులా రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉంది అని చాలా బాధ వేసింది. ఇదే ప్రశ్న లోకేష్ గారిని అడిగితే రేపు అధికారంలోకి వస్తే ఏం చేయబోతున్నామనేది చాలా క్రిస్టల్ క్లియర్ గా చెప్పగలిగారు.

జగన్ రెడ్డిది బేలతనం అనాలో.. చేతగానితనం అనాలో.. పిచ్చి నవ్వులు, వెర్రి నవ్వులు నవ్వితే ఏమనాలో అర్థం కావడంలేదు. దీన్ని యావత్ ఏపీ యువత గమనిస్తుంది. నిన్నటి ప్రోగ్రామ్ లో జగన్ ఐకాన్ అని చెప్పడం చూస్తే పక్కున నవ్వు వస్తుంది. జగన్ ఎందులో ఐకాన్ రాష్ట్ర ప్రజలను హింసించడంలోనా? వేల కోట్లు ఆస్తులు దోచుకోవడం దాచుకోవడంలోనా? మోసం చేయడంలోనా?

ప్రజలను దగా చేయడంలోనా? ఎక్కడికి అక్కడ ప్యాలెస్ లు కట్టుకుని ఆస్తులను కూడగట్టుకోవడంలోనా? జగన్ రెడ్డి ఎవరికి ఐకాన్. ఇలా వ్యక్తునలను దోపిడీ దారులను ఆదర్శంగా తీసుకోమని ఏ తల్లండ్రులైనా పిల్లలకు చెబుతారా? ఇలాంటి వ్యక్తులు ఎలా ఆదర్శం అవుతారు అసలు. అని జ్యోత్స్న అన్నారు.

# వైసీపీ ఎదురీత

ఆంధ్ర ప్రదేశ్‌లోని 25 లోకసభ నియోజక వర్గాలలో, అధికార వైసీపీ పార్టీకి ఈ సారి కేవలం ఏడు స్థానాలే లభిస్తాయని ఒక జాతీయ న్యూస్ చానెల్ న్యూసెక్స్ చెప్పింది.

టీడీపీ కూటమికి మిగిలిన 18 స్థానాలు దక్కుతాయి అనేది ఆ చానెల్ సర్వే అంచనా.

ఇందులో నుంచి రెండు మూడు అర్థాలను మనం ఇంటర్ప్రెట్ చేయవచ్చు.

మొదటిది – కడపలో వైఎస్ అవినాష్ రెడ్డి ఎంపీగా విజయం సాధిస్తారు అనేది.

ఎందుకంటె – 25 స్థానాలలో వైసీపీ కి ఏడు స్థానాలు వస్తే, మిగిలిన 18 స్థానాలను కూటమి ఖాతా లో ఈ చానెల్ వేసింది.

ఇందులో కాంగ్రెస్ కు ఒక్కటీ ఇవ్వలేదు.


మరి, జగన్ సోదరి వై ఎస్ షర్మిలేమో కాంగ్రెస్ టికెట్ పై, అవినాష్ రెడ్డి పై పోటీ చేస్తున్నారు. అందువల్ల, అవినాష్ గెలుస్తారు అని ఈ న్యూసెక్స్ చానెల్ పరోక్షంగా చెప్పినట్టయింది.

మరో ఇంటర్ప్రెటేషన్ ఏంటంటే, శాసన సభ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించలేదు అనే విషయాన్ని పరోక్షంగా ఈ చానెల్ చెప్పినట్టయింది.

ఒక్కొక్క లోక సభ నియోజక వర్గ పరిధిలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉంటాయి.

అంటే, 49 నియోజక వర్గాలకే వైసీపీని ఈ ఇంగ్లీష్ చానెల్ పరిమితం చేసింది అనుకోవాలి.

ఎన్నికల ఫలితాల గురించి ముందు గా ఏమీ చెప్పలేం. ఈ ఏడు లోకసభ నియోజక వర్గాలలోని కొన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైసీపీ ఓడిపోవచ్చు. అలాగే, ఓడిపోవడానికి అవకాశం ఉన్న ఎంపీ స్థానాల పరిధిలో కొన్ని అసెంబ్లీ స్థానాలు వైసీపీ గెలవ వచ్చు.



భోగాది వెంకట్రాయుడు



అయితే, అసెంబ్లీలో మెజారిటీకి 89/99 స్థానాలు అవసరం. అందులో సగమే వస్తానికి వైసీపీ కి అవకాశం ఉన్నట్టు ఈ చానెల్ పరోక్షంగా చెబుతున్నది.

అదే, టీడీపీ కూటమికి 18 లోకసభ స్థానాలు ఇచ్చారు. జనసేనకు రెండు, బీజేపీకి రెండు ఇచ్చారు. మిగిలిన 14 స్థానాలు టీడీపీ ఖాతాలో వేశారు. వీటినే శాసన సభ స్థానాల్లోకి మార్చుకుంటే – టీడీపీ కి దాదాపు 108 స్థానాలు ఇచ్చినట్టయింది. జనసేన కు 14 ఇచ్చారు. బీజేపీ అయితే అసలు అన్ని సీట్లలోనే పోటీ చేయడం లేదు.

న్యూసెక్స్ అనేది జాతీయ స్థాయిలో బీజేపీ అనుకూలంగా ఇంగ్లీష్ చానెల్. మోడీకి 370కి పైగా స్థానాలు వస్తాయని ప్రొజెక్ట్ చేయడమే దీని లక్ష్యం.

అందువల్ల, దీని సర్వే అంచనాలను ప్రామాణిక పద్ధతుల్లో రూపొందించినట్టుగా భావించలేం.

అయితే, ఆ మధ్య వెల్లడైన ఇండియా టుడే చానెల్ సర్వే లో కూడా వైసీపీకి 7, కూటమికి 18 సీట్లు ఇచ్చారు. ఇండియా టుడే చానెల్ కొంతలో కొంత విశ్వసనీయత ఉన్న చానెల్.

మొత్తం మీద చూస్తుంటే, విశ్వసనీయమైన సర్వేలలో వై సీ పీ కి ఆధిక్యత అంతగా కనపడడం లేదు.

అదే నిజమైతే, వైసీపీ ఎదురీతపై పెద్ద ఎత్తున చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయలను రకరకాల కేటగిరీలకు చెందిన ఓటర్లకు నగదు రూపం లో పంపిణీ చేయడం తో పాటు బీ ప్రతి 50 గృహాలకూ ఒక వాలంటీర్ ను పెట్టి, లబ్ది దారులపై పూర్తి గ్రిప్ సాధించినప్పటికీ బీ వైసీపీ – ఈ సర్వేలలో టీడీపీ కంటే వెనుకబడి ఎందుకు ఉంది అనే విస్మయకర అంశం పై చర్చ జరగాల్సి ఉంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 26, ఏప్రిల్ 2024

# మోదీ పొత్తు ఒకరు.. తొత్తు ఒకరు...

- ఆయనను నిలదీసే దమ్ముందా?
- బాబు, జగన్‌కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే
- బీజేపీకి బానిసలు మనకొద్దు...
- ఒకరు సింగపూర్..మరొకరు వాషింగ్టన్ అన్నారు...
- అమరావతిని భ్రమరావతి చేసి చేతిలో చిప్ప పెట్టారు
- కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి

**విజయవాడ, మహానాడు:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం విజయవాడలో జరిగిన బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రసంగించారు. రాష్ట్రానికి రాజధాని లేదు. మన రాష్ట్రానికే ఈ దుస్థి తి. మనకు చేతిలో చిప్ప తప్ప ఏమీ లేదు. చంద్రబాబు సింగపూర్ అన్నాడు. 3డీ గ్రాఫిక్స్ చూపించారు. 30 వేల ఎకరాలు తీసుకున్నారు. 2015లో మోదీ వచ్చి భూమి పూజ చేశా డు. యమునా నది నుంచి మట్టి తెచ్చాడు. మనకు మిగిలింది చివరికి మట్టి..ఢల్లీ తలదన్నే రాజధాని ఉండాలని మోదీ చెప్పాడు. బాబు సింగపూర్ లాంటి రాజధాని అన్నాడు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధాని అన్నాడు. అమరావతి కాస్త చివరికి భ్రమరావతి చేశాడు. హైదరాబాద్ నేనే కట్టా అన్నాడు. హైదరాబాద్ మించిన రాజధాని అని మళ్లీ చెప్పాడు. బాబు హయాం లో తాత్కాలిక భవనాలు తప్ప మిగిలింది ఏమీ లేదు.. దేశ విదేశాలు తిరిగాడు తప్ప... పెట్టుబడులు రాలేదు.ఉద్యోగాలు లేవు..పరిశ్రమలు లేవు.

### వాషింగ్టన్ చేశాడా?

ఇక జగన్‌మోహన్ రెడ్డి గెలిస్తే వాషింగ్టన్ డీసీ అన్నాడు. తర్వాత ఒక్కటి కాదు మూడు అన్నాడు. మూడు కాదు కదా ఒక్క రాజధానికి దిక్కులేదు. పదేళ్ల క్రితం ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రాజధానికి సహాయం చేస్తామని బీజేపీ మోసం చేస్తే... మళ్లీ వాళ్ల కొంగు పట్టుకుని తిరుగుతున్నారు. ఎందుకు నిధులు ఇవ్వలేదు అని అడిగిన వాళ్లు లేరు. మోదీ కోసం చేస్తే నిలదీసే దమ్ము లేదు. ఈసారి బాబుకు ఓటు వేసినా, జగన్‌కు వేసినా డ్రైనేజీలో వేసినట్లేనని విమర్శిం చారు. మనకు రాజధాని కావాలి అంటే...కాంగ్రెస్ రావాలి. పోలవరం కట్టాలి అంటే రాజధాని రావాలి. మనకు ఈ పొత్తులు, తొత్తులు వద్దు...కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని పిలుపునిచ్చారు.

# రూ.165.91 కోట్ల విలువకు పైగా నగదు,లిక్కర్, డ్రగ్స్ స్వాదీనం

- గత 24 గంటల్లోనే రూ.8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులు స్వాదీనం
- అత్యధికంగా అనంతపూర్ పి.సి.లో, అత్యల్పంగా నర్సాపురం పి.సి.లో స్వాదీనం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా

**అమరావతి, ఏప్రిల్ 25:**
ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ.165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

రాష్ట్రంలో వచ్చేనెల 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారాను మరియు పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఇడి, ఎన్సీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20 ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు పైబడి ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

ఇందులో కేవలం గత 24 గంటల్లోనే రూ.8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం రూ. 165.91 కోట్లలో అత్యధిక మొత్తం రూ.30.66 కోట్లు అనంతపూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలోనూ అత్య ల్పంగా రూ.1.15 కోట్లు నర్సాపురం పార్లమెంటరీ నియోజక వర్గంలోను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం సొమ్ములో రూ.36.89 కోట్లు నగదు, రూ.20.32 కోట్ల విలువైన 6,62,402.65 లీటర్ల లిక్కరు, రూ.2.78 కోట్ల విలువైన 52,28,218.94 గ్రాముల డ్రగ్స్, రూ.91.26 కోట్ల విలువైన 14,73,734.46 గ్రాముల ప్రెషస్ మెటల్, రూ.2.90 కోట్ల విలువైన 4,88,557 ఫ్రీ బీస్ (ఉచితాలు) మరియు రూ.11.74 కోట్ల విలువైన 11,27,451.07 ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

### పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా స్వాదీనం చేసుకున్న ఆస్తుల విలువ..

అత్యధిక మొత్తం రూ.30.66 కోట్లు అనంతపురం పి.సి.లోను మరియు అత్యల్పంగా రూ.1.15 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను నర్సాపురం పి.సి.లోను స్వాదీనం చేసుకోవడం జరిగింది. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధికం నుండి అల్పాల్పంగా స్వాదీనం చేసుకున్న పార్లమెంటరీ నియోజక వర్గాలు ఈ విధంగా ఉన్నాయి. అనంతపురంలో రూ.30.66 కోట్లు, తిరుపతి (ఎస్సీ) లో రూ.19.37 కోట్లు, కాకినాడలో రూ.18.18 కోట్లు,




ఏలూరులో రూ.13.77కోట్లు, విశాఖపట్నంలో రూ.12.50 కోట్లు, రాజంపేటలో రూ.6.96 కోట్లు, విజయవాడలో రూ.6.75 కోట్లు, నంద్యాలలో రూ.5.63 కోట్లు, కడపలో రూ.5.62 కోట్లు, నర్సరావుపేటలో రూ.4.61 కోట్లు, విజయనగరంలో రూ.4.18 కోట్లు, బాపట్ల (ఎస్సీ)లో రూ.3.99 కోట్లు, అనకాపల్లి లో రూ.3.72 కోట్లు, రాజమండ్రిలో రూ.3.62 కోట్లు, శ్రీకాకుళంలో రూ.3.61 కోట్లు, అరకు (ఎస్టీ)లో రూ.3.37 కోట్లు, నెల్లూరులో రూ.3.00 కోట్లు, మచిలీపట్నంలో రూ.2.87 కోట్లు, గుంటూరులో రూ.2.75 కోట్లు, కర్నూలులో రూ.2.45 కోట్లు, చిత్తూరు (ఎస్సీ)లో రూ.1.94 కోట్లు, ఒంగోలులో రూ.1.93 కోట్లు, హిందూపూర్ లో రూ.1.63 కోట్లు, అమలాపురం (ఎస్సీ) లో రూ.1.52 మరియు నర్సాపురం పి.సి.లో రూ.1.15 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను స్వాదీనం చేసుకోవడం జరిగింది.

# జగన్.. షర్మిల.. సునీత.. ఒక 'రక్త'బంధం!

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

ఇప్పుడున్న గడ్డుపరిస్థితిలో మా పార్టీకి ఆడవాళ్ల ఓట్లే ఆధారం. అన్ని వర్గాలూ దూరమైనప్పటికీ మహిళలు ఒక్కరే మాకు సాను కూలంగా ఉన్నారని ఇప్పటిదాకా సంబరపడ్డాం. సర్వేలు కూడా అవే చెప్పాయి. కానీ మా జగన్ గారు ఉన్న ఆ ఒక్క ఆధారాన్ని కూడా చేతులారా పోగొడుతున్నారు. ఎవరైనా సొంత చెల్లెళ్ల గురించి బహిరంగసభలో వ్యతిరేకంగా విమర్శిస్తారా? దానితో సొంత చెల్లినే ప్రేమించలేని జగనన్న, ఇక అక్కాచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారన్న భావన ఎందుకు రాదు? దీన్నిబట్టి జగన్‌గారికి స్క్రిప్టురాసే వారికి, సలహాలిచ్చే వారికి మెదడులో గుజ్జులేదని అర్ధమవుతుంది. లేకపోతే ఎవరైనా ఈ సమయంలో సొంత చెల్లి



షర్మిల, సునీత మీద బురదచల్లి, మహిళల ఓట్లు పోగొట్టుకుం టారా? పసుపుచీర కట్టుకున్నారని ప్రత్యేకంగా వ్యాఖ్యానించి మహిళలను దూరం చేసుకుంటారా?.. ఇదీ తమ పార్టీ అధినేత- సీఎం జగన్, తన చెల్లెమ్మలను నిందిస్తూ విమర్శించిన తర్వాత ఆ పార్టీ అభ్యర్ధుల ఆందోళన.

తన రక్తం పంచుకుని పుట్టిన చెల్లి షర్మిలను తండ్రి వారసులు కాదంటూ జగనన్న చేసిన వ్యాఖ్య మహిళాలోకంలో చర్చనీయాంశ మయింది. పసుపుచీర కట్టుకోవడాన్ని తప్పు పట్టిన జగనన్న మాటలపై మహిళలు సెంటిమెంటుతో రగిలిపోతున్నారు. పసుపు శుభసూచికం. మహిళలకు పసుపుచీరలంటే మక్కువ ఎక్కువ. షర్మిల తన కుమారుడి పెళ్లి కార్డు ఇచ్చేందుకు చంద్రబాబు ఇంటికి వెళ్లినప్పుడు పసుపుచీరతోనే వెళ్లారు. తాజాగా సొంత అన్న జగన్ దానిని ఆక్షేపించడాన్ని మహిళాలోకం జీర్ణించుకోలేకపోతోంది. తన సొంత చెల్లెళ్లపై తమ అధినేత జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పటివరకూ వైసీపీని అభిమానిస్తున్న మహిళాలోకాన్ని పార్టీకి దూరం చేస్తున్నాయని వైసీపీ అభ్యర్ధులు నెత్తీనోరూ కొట్టు కుంటున్నారు.

సొంత చెల్లెళ్లనే ప్రేమించని నాయకుడు ఇక ఇతర ఇతర మహిళలను ఏం గౌరవిస్తారన్న చర్చకు ఇప్పటికే తెరలేచింది. అన్నా చెల్లెళ్ల పంచాయతీకి దూరంగా తల్లి విజయమ్మ ఇప్పటికే అమె రికాకు వెళ్లిపోయారు. అటు చూస్తే షర్మిల-డాక్టర్ సునీత రోజూ వివేకా హంతకుడు అవినాష్‌రెడ్డేనని, హంతకుడికి ఎలా సీటు ఇస్తారని ఎన్నికల ప్రచారంలో ప్రశ్నిస్తున్నారు. వైఎస్ బిడ్డకు న్యాయం చేయాలని షర్మిల కొంగుచాపి అర్ధిస్తోంది.

మరో వైపు డాక్టర్ సునీత.. తండ్రి హత్య తదనంతర పరి ణామాలపై, సాక్షి చానెల్‌లో సిద్ధమని జగనన్నకు సవాల్ విసిరింది. జగన్ తలకు వేసిన పట్టీ తీసేస్తే గాలి వచ్చి, దెబ్బ దానంతట అదే పోతుందని డాక్టర్ చెల్లెమ్మ సలహా ఇచ్చింది. అంటే ఇప్పటివరకూ జగనన్న చుట్టూ ఉన్న పెద్ద పెద్ద డాక్టర్లు ఎవరూ, ఆయనకు అలాంటి సలహా ఇవ్వలేదని, సానుభూతి కోసం జగనన్నే అది కట్టుకున్నారని డాక్టర్ చెల్లెమ్మ చెప్పకనే చెప్పింది.

ఇవి చాలదన్నట్లు.. వివేకా భార్య- జగనన్నకు చిన్నమ్మ అయిన సౌభాగ్యమ్మ తన స్వదస్తూరీతో రాసిన లేఖ, మహిళల సానుభూతిని పోగేసేదే. "హంతకుడికి సీటు ఎలా ఇస్తావు? నీ కోసం మీ చిన్నాన్న ఎంత చేశారో మర్చిపోయావా? నీ చెల్లెళ్లపై సొంత మీడియాలో దారుణంగా ప్రచారం చేస్తుంటే ఎందుకు సహిస్తున్నావు? పైగా వైఎస్‌కు పుట్టలేదని ప్రచారం చేస్తారా? నీకిది ధర్మమా? అంటూ జగన్‌కు రాసిన లేఖ, మహిళల కంట కన్నీరు, షర్మిలకు ఓట్లు జమిలిగా తెచ్చిపెట్టేవేనన్నది నిర్వివాదం.

ప్రధానంగా షర్మిలను వైఎస్ వారసురాలు కాదంటూ, జగన్ చేసిన వ్యాఖ్య మహిళల ఆగ్రహానికి గురువుతోంది. రక్తం పంచు కుని పుట్టిన చెల్లి షర్మిలతో మొన్నటి వరకూ రాఖీ కట్టించుకున్న జగనన్న, ఇప్పుడు తనపై ఎదురుతిరిగిన అదే చెల్లిని, తండ్రికి వారసురాలు కాదని చెప్పడం సొంత చెల్లి-తల్లిని అవమానించడ మేనన్న వ్యాఖ్యలు మహిళలోకంలో వ్యక్తమవుతోంది.

అయితే "చిన్నాన్నను చంపిన వారికి కొమ్ముకాస్తున్న జగనన్న వైఎస్‌కు ఎలా వారసుడు ఎలా అవుతాడు? నేను అసలు వైఎస్‌కే పుట్టలేదని నన్ను-మా అమ్మను అవమానిస్తున్నారు.

వైఎస్సార్ పార్టీలో వైఎస్సార్ లేరు. వై అంటే వైవీ సుబ్బారెడ్డి ఎస్ అంటే సాయిరెడ్డి ఆర్ సజ్జల రామకృష్ణారెడ్డి. నాకు చెల్లిని ప్రేమించే అన్న జగనన్న మాత్రమే తెలుసు. కానీ డబ్బుకు- అవినీతికి దాసోహమై-వైఎస్ ఆశయాలను తుంగలోతొక్కిన ఈ జగన్మోహన్‌రెడ్డి ఎవరో నాకు పరిచయం లేదం"టూ షర్మిల చేస్తున్న ఘాటైన సెంటిమెంట్ వ్యాఖ్యలు, మహిళాలోకం మనసును హత్తుకుంటున్నాయి. ఇవన్నీ నేరుగా వైసీపీ మహిళా ఓట్లకు గండికొట్టేవేనన్నది వైసీపీ అభ్యర్ధుల ఆందోళన.

"మాకు ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు, పెన్షనర్లు, రైతులు, వ్యాపార వర్గాలు ఓటేయరని తెలుసు. ఒక్క మహిళలే మా వెనుక ఉన్నారన్న ధైర్యంతో ఉన్నాం. కొంత క్రైస్తవులు, దళిత క్రైస్తవులు, మాలలు ఉన్నారనుకున్నాం. వారి ఆశీస్సులు ఉంటే మిగిలిన వర్గాలు ఓటేయకపోయినా చాలన్న ధైర్యం ఇప్పటిదాకా



ఉండేది. కానీ ఇప్పుడు మా జగన్ సార్ సొంత చెల్లెళ్లపై చేసిన విమర్శలు, షర్మిల వైఎస్ వారసురాలు కాదంటూ చేసిన వ్యాఖ్య, పసుపుచీర కట్టుకుందంటూ చేసిన విమర్శ కచ్చితంగా మహిళలను వైసీపీకి దూరం చేసేవే" అని గుంటూరు జిల్లా నుంచి పోటీ చేస్తున్న ఒక వైసీపీ అభ్యర్థి ఆందోళను వ్యక్తం చేయడం గమనార్హం.

" మేం ఈరోజు జగన్‌గారి వ్యాఖ్యలపై రియాక్షన్ ఎలా ఉందని మా పార్టీ మహిళలను అడిగాం. వాళ్లు కూడా వ్యతిరేకంగా మాట్లాడారు. అంటే మా పార్టీ మహిళలే జగన్ గారి కామెంట్లను వ్యతిరేకిస్తుంటే, ఇక సమాజంలోని మహిళల మనోభావాలేమిటో చెప్పాల్సిన పనిలేదు. మేమైతే మహిళలనే నమ్ముకుని కోట్లు ఖర్చుపెట్టుకుని ఎన్నికల్లో దిగాం. కానీ మమ్మల్ని మా జగన్ సారే తన కామెంట్లతో కొంపముంచుతారనుకోలేద'ని ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒక మంత్రి నిరాశాపూరిత వ్యాఖ్యలు చేయటం ప్రస్తావనార్హం.

వైఎస్‌ను వ్యతిరేకించిన వారితో చెల్లెమ్మలు చేతులు కలిపా రంటూ, జగనన్న చేసిన విమర్శలపై మహిళాలోకంలో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. హెలికాప్టర్ ప్రమాదం వెనుక అంబానీ హస్తం ఉందని అప్పట్లో జగన్, ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు. అభిమానులు కూడా రిలయన్స్ ఆస్తులు ధ్వంసం చేశారు. ఆ తర్వాత అదే అంబానీ రిలయన్స్‌కు చెందిన పరిమళ్ నత్వానీకి, జగన్ రాజ్యసభ సీటు ఇచ్చి గౌరవించిన విషయాన్ని ఎలా మర్చిపోతామని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

అలాగే విజయమ్మను విమర్శించిన బొత్సకు, వైఎస్‌ను విమర్శించిన కన్నబాబులాంటి వాళ్లకు మంత్రిపదవులిచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఏదేమైనా తాజాగా జగనన్న తన చెల్లెమ్మలనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు, మహిళలను వైసీపీకి దూరం చేసేవేనన్న ఆందోళన- అభిప్రాయం పార్టీ అభ్యర్ధులలో స్పష్టంగా కనిపిస్తోంది.

# కల్వకుంట్ల సిద్ధాంతి ఎన్నికల పంచాంగం!

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

మా ఆయనే ఉంటే మంగలి ఎందుకన్నది పాతకాలపు సామెత. అప్పట్లో భర్త మృతి చెందితే మహిళకు శిరోముండనం చేయించే సంప్రదాయం ఉండేది. ఆ సందర్భంలో పుట్టిన సామెత ఇది. తెలంగాణ జాతిపిత.. జ్యోతిష శాస్త్ర పితామహుడు, డాక్టర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్ధాంతి తాజాగా ఏపీ ఎన్నికలపై చెప్పిన జోస్యం ఇప్పుడు హాట్ టాపిక్.

'తాను దూర సందులేదుగానీ మెడకో డోలు' అన్నట్లుంది చంద్రశేఖర సిద్ధాంతి జోస్యం! తెలంగాణలో తన పార్టీకే ఠికాణా లేని కేసీఆర్, పక్క రాష్ట్రంలో ఫలానా పార్టీ గెలుస్తుందని చెప్పడమే వింత. సహజంగా ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేసి, ఆ ఏడాది జరగబోయే వాటి గురించి జ్యోతిష పండితులు భవిష్యవాణి వినిపిస్తుంటారు. అయితే ఇప్పుడు కల్వకుంట్ల చంద్రశేఖర సిద్ధాంతి ఏపీలో ఎన్నికల పంచాంగం వినిపించి, జగన్‌కు జైకొట్టారు.

ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని 11 జాతీయ మీడియా చానెళ్లు, సర్వే సంస్థలూ స్పష్టం చేశాయి. అధికార వైసీపీలో టికెట్లు దక్కిన ఎంపి, ఎమ్మె ల్యేలు కూడా గోడదూకుతున్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులకు వరసపెట్టి రాజీనామాలు చేస్తున్నారు. ఎన్డీయే అభ్యర్థుల నామినేషన్ల పర్వం జనసంద్రంతో కిటకిటలాడు తుంటే, వైసీపీ అభ్యర్థుల నామినేషన్ల పర్వం వెలవెల పోతోంది. ఇదీ ఏపీ ఎన్నికల ముఖచిత్రం.అలాంటిది ఏపీలో మళ్లీ జగన్ సీఎం అవుతారంటూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన జోస్యం ఆయనను నవ్వులపాలు చేస్తోంది.

ఎందుకంటే ఆయన ఏలుబడిలోని బీఆర్ఎస్ కారు కష్టాల దారిలో నడుస్తోంది. గెలిచిన 39 మంది మంది ఎమ్మెల్యేలలో 29 మంది మాత్రమే మిగిలారు. ఆ మిగిలిన వారిలో లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎంతమంది ఉంటారు? ఎంతమంది జంపవుతారన్నది కేసీఆర్‌కే తెలియని గందర గోళం. టికెట్ ఖరారు చేసిన తర్వాత కూడా ఇతర పార్టీల్లోకి వెళుతున్న విషాదం.

పైగా 'ఇప్పుడు జరిగేవి దేశ ఎన్నికలన్న'ది తెలంగాణ ప్రజల్లో నాటుకుపోయిన భావన. అందుకే అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ.. ఇవి దేశానికి సంబంధించిన ఎన్నికలు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే చేసేదేమీలేదు. అయినా ఆ పార్టీలో గెలిచిన వాళ్లు ఆ తర్వాత ఏ పార్టీలో ఉంటారో తెలియద'ంటూ మైండ్‌గేమ్ ప్రారంభించారు. ఫలితంగా బీఆర్ఎర్‌కు ఒకటి రెండు సీట్లు రావచ్చుని, లేకపోతే అది కూడా కష్టమేనన్న అంచనా తెలంగాణ రాజకీయాల్లో వినిపిస్తోంది.

ఇలాంటి గందరగోళ పరిస్థితిలో, ఇల్లు చక్కదిద్దు కోవడంపై దృష్టి సారించకుండా.. ఏపీలో జగన్ మళ్లీ సీఎం అవుతారని చెప్పిన జోస్యం, అభాసుపాలవుతోంది. ఇది ఒకరకంగా గ్రేటర్ హైదరాబాద్‌లోని ఆంధ్రా సెటిలర్ల ఓట్లను, బీఆర్ఎస్‌కు దూరం చేసేవేనన్నది రాజకీయ విశ్లేష కుల వ్యాఖ్య. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం బీఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోయినా, గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలే కారును కాపాడాయి చంద్రబాబును జైల్లో పెట్టించారన్న ఆగ్రహంతో, సెటిలర్లు కారెక్కారన్నది నిష్ఠుర నిజం. సనన్‌నగర్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, శేరిలింగంపల్లి వంటి నియోజకవర్గాల్లోని సెటిలర్లు, బీఆర్ఎస్‌కే జైకొట్ట డాన్ని విస్మరించకూడదు.

తాజాగా కేసీఆర్ వైసీపీకి అనుకూలంగా చేసిన వ్యాఖ్యలతో, సెటిలర్ల ఓట్లు కూడా కొండెక్కినట్లే. ఇప్పటికే సెటిలర్లు జగన్ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. జగన్ పాలనా వైఫల్యం కారణాలతోనే, లక్షలాదిమంది ఏపీ నుంచి మళ్లీ హైదరాబాద్‌కు వలస వచ్చేశారన్నది, అన్ని వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు తెలియకపోవడమే వింత. పైగా చంద్రబాబును అరెస్టు చేసిన తర్వాత, ఏపీలో జరుగు తున్న తొలి ఎన్నికలివి. హైదరాబాద్‌లోని సెటిలర్లతో టీడీపీ అసెంబ్లీ అభ్యర్ధులు, జిల్లాలు-నియోజకవర్గాల వారీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు.

తెలంగాణ జాతిపిత తాజా వ్యాఖ్యలతో మల్కాజిగిరి, మేడ్చెల్, సికింద్రాబాద్, మెదక్, చేవెళ్ల, భువనగిరి, నల్ల గొండ పార్లమెంటు నియోజకవర్గాలపై పడటం ఖాయ మన్నది విశ్లేషకుల వ్యాఖ్య. పైగా ఇప్పుడు తెలంగాణలో చంద్రబాబు శిష్యుడు రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నారు. కాబట్టి హైదరాబాద్, తెలంగాణలోని సెటిలర్లంతా కాంగ్రెస్‌కు చేయెత్తి జైకొట్టడం ఖాయం. జగన్-కేసీఆర్‌పై జమిలిగా ఆగ్రహం ఉన్న సెటిలర్లు మూకుమ్మడిగా కాంగ్రెస్‌కు ఓటేస్తే, ఇక ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌లో ఎంతమంది ఎమ్మెల్యేలు



మిగులుతారన్నదే ప్రశ్న.

తెలంగాణ జాతిపిత కాళేశ్వరరావు గారు తాను ఎంపిక చేసుకుని- తనను ఎంపిక చేసుకున్న టీవీలో నిర్నిరోధంగా చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన వివరణ చూడముచ్చట. సహ జంగా కేసీఆర్ మాటల మాంత్రికుడే కాబట్టి, కిందపడ్డా తనదే పైచేయి అని వాదించగల దిట్ట. అందులో ఆయన విజ్ఞానంమీద ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. కాళే శ్వరం ప్రాజెక్టు, విద్యుత్ ప్రాజెక్టులపై ఆయన ఇచ్చిన అనర్గళ ప్రసంగమేదో... మొన్నా మధ్య జరిగిన అసెంబ్లీ సమావేశా లకు హాజరయి ఇచ్చి ఉంటే, బీఆర్ఎస్‌కు పరువైనా దక్కి ఉండేది కదా? రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అసెంబ్లీకి వెళ్లకుండా, వందకిలోమీటర్ల దూరం ఉన్న నల్లగొండ జిల్లా పార్టీ మీటింగుకు వెళ్లడం ఎందుకు?

కాళేశ్వరం ప్రాజెక్టును స్వయంగా తానే డిజైన్ చేశానని సగర్వంగా ప్రకటించుకున్న కేసీఆర్, ఇప్పుడు మాట మార్చి... తాను డిజైనర్ కాదని చెప్పడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఎందుకంటే ఎన్నికల ముందు, దళితుడిని సీం చేస్తానని సెలవిచ్చిన మహానేత ఆయన. తీరా అధికారంలోకి వచ్చాక తూచ్.. తాను ఆమాట అనలేదన్న కేసీఆర్ నిబద్ధత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

ఇప్పుడు కొత్తగా గొర్రెల పంపిణీపై మంత్రి సంతకం చేసిన తర్వాత వచ్చే గైడ్‌లైన్స్ కూడా, ఐఏఎస్‌లకు అర్ధం కావని సెలవచ్చారు. క్లారిఫికేషన్స్ రాయడం, గవర్నర మెంటు బద్నాం అయ్యేదట. కానీ తాను క్యాబినెట్, కల క్టర్లను పిలిచి గైడ్‌లైన్స్ తయారుచేయించానని సెలవిచ్చారు. అంటే తెలంగాణలో పనిచేసే కలెక్టర్లకు మెదడు లేకపోతే, తాను దగ్గరుండి మరీ వారి మెదళ్లు పనిచేయించేలా చేశా నని చెప్పడమే కేసీఆర్ కవి హృదయమన్నమాట.

సరే ఇప్పుడు బీఆర్ఎస్‌కు 8 నుంచి 10 సీట్లు వస్తా యన్నది కేసీఆర్ జోస్యం. నిజంగా అన్ని సీట్లు వచ్చే వాతా వరణమే ఉంటే.. సీట్లు కూడా దక్కించుకున్న వాళ్లు, ఎమ్మె ల్యేలు ఇతర పార్టీల్లోకి ఎందుకు వెళతారు? సీటు ఇస్తామన్నా ఎందుకు పారిపోయారన్నది బుద్ధిజీవుల ప్రశ్న.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
6
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 26, ఏప్రిల్ 2024

# వీళ్ళా వైఎస్ వారసులు?

పులివెందుల, మహానాడు:
వైయస్సార్ జిల్లా పులివెందులలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రసంగించారు. మన పులివెందుల, నా పులి వెందుల, మనందరి పులివెందుల.. మనకే కాదు. మన రాష్ట్రానికి కూడా ఎంతో ఇచ్చింది. టీడీపీ మాఫియా నాలుగు దశాబ్దాల దుర్మార్గాలను ఎదిరించి నిలబడే ధైర్యాన్ని, మాట ఇస్తే మడమ తిప్పడన్న నమ్మకాన్ని, మోసం చేయడన్న విశ్వాసాన్ని మన తెలుగు నేల మీద అణువణువునా నింపింది మీ పులివెందుల బిడ్డలే అని సగర్వంగా చెబుతున్నా. కాబట్టే మన ప్రత్యర్థులకు ఆ చంద్రబాబుకు, ఆ ఈనాడు, ఆ ఆంధ్రజ్యోతి, ఆ టీవీ 5కు, ఓ దత్తపుత్రుడు, ఓ వదినమ్మ, ఒ ఎల్లో మీడియాకు దశాబ్దాలుగా కోపంతో వచ్చే ఊతపదమేమిటి? పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ మనమీద వేలెత్తి చూపించే కార్యక్రమం. మంచి చేయటం మన కల్చర్. మంచి మనసు మన కల్చర్. మాట తప్పక పోవటం మన కల్చర్. బెదిరింపులకు లొంగకపోవడం మన కల్చర్. ఓ వైఎస్సార్, ఓ జగన్ మీద లేనిపోని ముద్రలు వేసి దెబ్బతీయటానికి వారంతా ఎంత దుర్మార్గంగా ప్రయత్నిస్తున్నా రో మీరే చూస్తున్నారు. వారి కుట్రలో భాగంగా ఈ మధ్య కాలంలో కొత్తగా వైఎస్సార్ వారసులం అని మీ ముందుకు వస్తున్నారు. నేను ఈరోజు మీ అందరి సమక్షంలో అడుగు తున్నాను... ఆ మహానేతకు ఎవరు వారసులో చెప్పాల్సింది ఎవరు? ప్రజలు కాదా? ఆయన ను ప్రేమించేవారు కాదా? అని అడుగుతున్నాను. దివంగత వైఎస్సార్‌పై కుట్రపూరితంగా ఆయన చనిపోయిన తర్వాత కేసులు పెట్టింది ఎవరు? ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు? ఆయన పేరును చివరకు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పెట్టింది ఎవరు? వైఎస్సార్ కుటుంబా న్ని పూర్తిగా అణగదొక్కాలని, వారు లేకుండా చూడాలని కుట్రలు పన్నింది ఎవరు? ఇవన్నీ కూడా పులివెందుల ప్రజలకు తెలుసు. వైయస్సార్ జిల్లా ప్రజలకు తెలుసు. తెలుగు నేల మీద ఉన్న ప్రతిఒక్కరికీ తెలుసు. మరి ఇప్పుడు అన్ని వ్యవస్థలను మన మీద ప్రయోగించి వారితోనే ఇప్పుడు కలిసిపోయి అదే కాంగ్రెస్, అదే టీడీపీతో చేతులు కలిపి వారి పార్టీల్లో చేరిపోయిన వీరా...వైఎస్సార్ వారసులు అని అడుగుతున్నాను. వైఎస్సార్ బతికున్నంత కాలం ఆయనపై కుతంత్రాలు చేసిన ఆయన శత్రువులతో పసుపు చీర కట్టుకుని వారి ఇళ్లకు వెళ్లి, వారికి మోకరిల్లి వారి కుట్రలో భాగమవుతూ, వారి స్క్రిప్టులను మక్కీ టు మక్కీ చదివి వినిపిస్తూ కుట్రల్లో భాగమవుతున్న వీళ్లా వైఎస్సార్ వారసులు? వైయస్సార్ కీర్తి ప్రతిష్టలను, ఆయన పేరునే ప్రజల మనసు నుంచి చెరిపివేయాలని, ఆయన విగ్రహాలు ఉండకూడదని ముక్కలు చెక్కలు చేస్తామన్న వారితో చేతులు కలిపిన వీరా వైఎస్సార్ వారసులు అని అడుగు తున్నాను? రాజకీయాలు ఏ స్థాయికి దిగజారిపోయాయో గమనించమని కోరుతున్నా. ఒక్కడిపై వాళ్లందరూ సరిపోరు అన్నట్టుగా నా ఇద్దరి చెల్లెమ్మలతో కుట్రలు కూడా చేస్తూ ఈ రోజు రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయాలు ఏ స్థాయిలో పతనమైపోయాయో గమనించ మని కోరుతున్నా.

### చిన్నాన్న వివేకాను ఎవరు చంపారో అందరికీ తెలుసు...

వివేకం చిన్నాన్నను ఎవరు చంపారో, ఎవరు చంపించారో ఆయనకు, ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలందరికీ కూడా తెలుసు. కానీ బురద జల్లేందుకు ఇద్దరు చెల్లెమ్మలను ఎవరు పంపించా రో..వారి వెనకాల ఎవరు ఉన్నారో కనిపిస్తూనే ఉంది. ఇంకా ఆశ్చర్యం ఏమిటో తెలుసా? వివేకం చిన్నాన్నను అతి దారుణంగా చంపి.. అవును నేనే చంపాను అని బహిరంగంగా చెప్పుకుంటూ తిరుగుతున్న ఆ హంతకుడికి మద్దతు ఇస్తున్నది ఎవరో? మీరు రోజూ చూస్తూనే ఉన్నారు. చిన్నాన్నను అన్యాయంగా ప్రలోభాలతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిరచిన వారితోనే ఈరోజు చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారంటే దానికి అర్థమేమిటి అని అడుగుతున్నా. చిన్నాన్నకు రెండో భార్య ఉన్న మాట వాస్తవం అవునా? కాదా? ఆ రెండో భార్యతో సంతా నం ఉన్న మాట వాస్తవం కాదా? అవినాష్ అక్కడికి ఎవరు ఫోన్ చేస్తే వెళ్లాడు? వంటి అనేక ప్రశ్నలపై అవినాష్ లేవనెత్తిన ప్రశ్నలు సహేతుకమే కదా అని ఎవరైనా ఆయన వైపు మా ట్లాడితే చాలు వారి మీద కూడా అడ్డగోలు ఆరోపణలు చేస్తూ కుట్ర రాజకీయాలు చేస్తుం డడం ధర్మమేనా? చిన్నాన్నను ఓడిరచిన వారిని గెలిపించాలని తిరగడం కంటే దిగజారుడు రాజకీయాలు ఎక్కడ్కెనా ఉంటాయా? అని ప్రశ్నించారు.

### వైఎస్సార్ వారసులా? చంద్రబాబు వారసులా?

ప్రత్యేక హెూదాను విభజన చట్టంలో చేర్చకుండా రాష్ట్రాన్ని దుర్మార్గంగా విడగొట్టిన, చనిపోయిన వైఎస్ పేరును చార్జ్‌షీట్‌లో పెట్టిన ఆ కాంగ్రెస్‌తో పంచన చేరి ఆయన పేరునే తుడిచి



వేయాలని, కనపడకుండా చేయాలని ప్రయత్నించిన, ప్రయత్ని స్తున్న వారికి ఓటు వేయటం వల్ల ఎవరికి లాభమో ఆలోచించాలి. అటువంటి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన ఓట్లు చీలిస్తే వచ్చే లాభం బాబుకు, బీజేపీ కూటమికి కాదా? అని అడుగుతున్నాను. ఇదంతా కూడా మన ఓట్లను విడగొట్టి వాళ్లను గెలిపించాలనే ప్రయత్నం కాదా? అని అడుగుతు న్నాను. వైఎస్ మీద అసలు ప్రేమ ఎవరికి ఉందో గమనించమని అడుగుతున్నా. ఈ పేర్లే లేకుండా చేయాలని ఆరాటపడుతున్న ఆ రెండు పార్టీలతో జతకట్టి తన సొంత లాభం కోసం, రాజకీయ స్వార్థం కోసం ఎవరు కుట్రలు చేస్తున్నారు అన్నది గమనించమని కోరుతు న్నా. ఇవన్నీ గమనించినప్పుడు ఎవరికైనా ఏమనిపిస్తుంది? మరి వీరు వైఎస్సార్ వారసులా? లేక ఆయన ఎవరితో అయితే యుద్ధం చేశారో ఆ చంద్రబాబుకు వారసులా? అని మీరే ఆలోచన చేయమని అడుగుతున్నా అని ప్రశ్నించారు.

### అవినాష్ తప్పు చేయలేదని నమ్మా...అందుకే టికెట్ ఇచ్చా

పులివెందుల ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు, మరీ ముఖ్యంగా నా మీద ఆరోపణలు చేస్తున్న నా బంధువులకు కూడా ఈ సంద ర్భంగా ఒక్కటి చెప్పదల్చుకున్నా. ఆ దేవుడు మీ బిడ్డకు ఈ ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది పేదలకు మంచి చేసేందుకు..జగన్ అధికారంలోకి వచ్చాక మమ్మల్ని పక్కన పెట్టాడని చెబుతున్న నా బంధువులకు తెలియజేస్తున్నా. అవినాష్ ఏ తప్పూ చేయలేదని నేను బలంగా నమ్మాను... కాబట్టే టికెట్ ఇచ్చాను. ఈరోజు అవినాష్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేని వీరంతా చిన్నపిల్లాడ్కెన అవినాష్‌ను దూషించడం, తెరమరుగు చేయాలనుకోవడం ఎంతటి దారుణమో అన్నది ప్రతిఒక్కరూ గమనించమని అడుగుతున్నా. మా అందరికన్నా చాలా చిన్నోడు అవినాష్. అటువంటి పిల్లాడి జీవితం నాశనం చేయాలని పెద్ద పెద్ద వాళ్లందరూ కూడా కుట్రల్లో భాగం అవుతున్నారంటే నిజంగా వీళ్లందరూ మనుషులేనా అని అడుగుతున్నా.

### జగన్‌ను కొట్టలేకే కుట్రలు...వారికి గుణపాఠం చెప్పాలి

ఈరోజు పులివెందుల, కడప, ఈ రాష్ట్రం మొత్తం తెలుగు నేల మీద ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా జరుగుతున్న పాలన, అంది స్తున్న పథకాలు చూశారు.. ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు డీబీటీగా అంటే నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కడం నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా వెళ్లిపోవడం ఇవన్నీ మన మానవత్వాన్ని చూపే అంశాలు. ఇది నచ్చని పసుపు మూకలతో మన చెల్లెమ్మలు చేయి కలపడం కంటే దుర్మార్గమైన కార్యక్రమం మరొకటి ఏద్కెనా ఉంటుందా? అని అడుగుతున్నా. జగన్‌ను పాలనలో కొట్టలేరు, చేసిన మంచిలో కొట్టలేరు. ఏ రంగాన్ని తీసుకున్నా జగన్ మంచి చేయలేదు అని వీళ్లు చెప్పలేరు. తమ 14 ఏళ్ల పాలనలో వారు జగన్ కంటే మంచి చేశాం అని కూడా చెప్పుకోలేరు. అందుకే ఓటు ద్వారా వారందికీ గుణపాఠం చెప్పడానికి మీరంతా సిద్ధమా అని ప్రశ్నించారు. వైఎస్సార్ మరణం తర్వాత పదేళ్లపాటు ఏ ప్రభుత్వాల్కెనా కూడా మన పులివెందులను పట్టించుకున్నారా? మళ్లీ పులివెందుల దశ మారింది మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత కాదా? అని అడుగుతున్నా. మరోసారి మీ బిడ్డను, అలాగే అవినాష్‌ను గెలిపించాలని చేతులు జోడిరచి వేడుకుంటున్నా.

# మోదీని తీసుకువస్తా...

- విజయవాడను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా
- కూటమి రాగానే ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం
- పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి
- 47వ డివిజన్ కొండ ప్రాంతంలో ప్రచారం

విజయవాడ, మహానాడు:
విజయవాడను మోదీ సహకారంతో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తెలిపారు.గురువారం 47వ డివిజన్ కొండ ప్రాంతంలో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అక్కడి వారు సమస్యలను మొరపెట్టుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వన్‌టౌన్ అంటే అభివృద్ధిలో నెంబర్ వన్‌లో ఉండాలి..కానీ, ఇక్కడ పాలకుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా వెనుకబడిరది. ఎక్కడకి వెళ్లినా ప్రజలు సమస్యలను ఏకరువు పెడుతు న్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేక అవస్థలు పడుతున్న తీరు ఆవేదన కలిగించింది. అభివృద్ధి చేశామని చెప్పుకునే వారు ఏం చేశారో వైట్ పేపర్ విడుదల చేయాలని కోరారు. అబద్ధాలు, అసత్యా లతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఓట్ల కోసం హామీ ఇచ్చి



అమలు చేయని వారిని రీకాల్ చేసే విధానం రావాలి. అప్పుడే ప్రజాప్రతినిధులు మోసం చేయలేరు...ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో నాకున్న పరిచయాలతో ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా. రాజ్యసభ సభ్యుడిగా, సుజనా ఫౌండేషన్ పేరుతో ఎంతో అభివృద్ధి చేశా, సేవ చేశా. ఇప్పుడు దుర్గమ్మ ఆశీస్సులతో ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం నాకు వచ్చింది. ప్రధాని మోదీని ఈ నియోజకవర్గానికి తీసుకు వస్తా. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధికి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.

# సాక్షిలో చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా?

- సీఎం జగన్‌కు సోదరి సునీత సవాల్
- ప్పు చేసింది నా భర్త అయితే అరెస్ట్ చేయండి.
- కోర్టులు, పోలీసులు, సీబీఐ అంటే జగన్‌కు గౌరవం ఉందా?
- జగన్ ఇప్పటికైనా బ్యాండేజ్ తీసేయడం మంచిది
- వైఎస్ వివేకా కుమార్తె సునీత



పులివెందుల, మహానాడు:
వివేకా హత్య తదనంతర పరిణామాలు, హంతకులెవరు? వారికి కొమ్ముకాస్తుంది ఎవరు? జగన్ కోసం వివేక ఎంత కృషి చేశారు? ఈ కేసు ఎందుకు ముందుకు పోవడం లేదన్న అంశా లపై దమ్ముంటే నాతో చర్చకు రావాలి. మీ సాక్షి చానెల్‌లో డిబేట్‌కు వచ్చేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీరు సిద్ధమేనా” అని సీఎం జగన్‌కు ఆయన సోదరి డాక్టర్ సునీత సవాల్ విసిరారు.

డాక్టర్ సునీత తన సోదరుడు సీఎం జగన్‌నుద్దేశించి ఏం మాట్లాడారంటే... గాలి తగిలితే దెబ్బ త్వరగా మానిపోయే అవకాశం ఉంది. ఓ వైద్యురాలిగా జగన్‌రెడ్డికి సలహా ఇస్తున్నా. జగన్ కోసం వివేకా పదవిని త్యాగం చేశారు. ఇన్నీ చేశాక కూడా మీకు ఎందుకింత ద్వేషం? వివేకాను చంపేంత ద్వేషం ఎందుకొచ్చింది? వివేకా మీకు ఏం పాపం చేశారు?

ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి. జగన్ ప్రసంగంలో వివేకాను ప్రస్తావించారు. వివేకా గురుంచి జగన్ నెగెటివ్‌గా మాట్లాడారు. చనిపోయేదాకా జగన్ కోసమే వివేకా పనిచేశారు. వివేకా గురించి మాట్లాడటానికి ఒక్క మంచి మాట కూడా గుర్తుకు రాలేదా? కోర్టులు, పోలీసులు, సీబీఐ అంటే జగన్‌కు గౌరవం ఉందా? నిందితులు ఎవరో సీబీఐ చెప్పింది.. కానీ సీబీఐపై నమ్మకం లేదని జగన్ అంటున్నారు.

అసలు జగన్‌కు ఏ వ్యవస్థపై నమ్మకముంది? గతంలో నా భర్తపై జగన్ అనుమానం వ్యక్తం చేశారు. నిందితులు ఎవరైనా శిక్షించాల్సిం దేనని మా అమ్మ అన్నారు. ఎవరు చేశారో దేవుడికి, కడప ప్రజలకు తెలుసని జగన్ అంటున్నారు. ఎవరు చేశారో సీఎంగా ఉన్న జగన్?కు తెలియదా? తప్పు చేసింది నా భర్త అయితే.. ఆయన్ను అరెస్ట్ చేయండి. నేను అయినా .. నా భర్త అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే. అవినాష్ పిల్లాడు అని జగన్ అంటు న్నారు. పిల్లాడు అయితే స్కూల్‌కు పోవాలి. పిల్లాడికి ఎంపీ టికెట్ ఇవ్వరు. నిందితుల్ని జగన్ ప్రోత్సహించవద్దు. ?మా నాన్న హత్య కేసులో ఐదేళ్లుగా పోరాడుతున్నా. ఇప్పుడు మీకు రాజకీయాలు కనిపిస్తు న్నాయా?. ఈ ఐదేళ్లు వివేకా గురించి మీరు మర్చిపోయారు. ఈ పోరాటంలో నాకు అండగా నిలబడండి. నిందితులకు ఓట్లు వేయొద్దని వేడుకుంటున్నా.

ఈ పోరాటంలో షర్మిల నాకు సహకరించారు. ఎన్నికల్లో షర్మిల గెలిస్తే వివేకా కోరిక తీరుతుంది. మీ చెల్లి షర్మిలకు సపోర్ట్ చేయాలని జగన్‌ను కోరుతున్నా. జగన్ ఛానెల్‌లో లైవ్ డిబేట్ ఏర్పాటు చేయండి. ఈ విషయంపై చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా?

# నీ చెల్లెళ్లను నీ పార్టీవాళ్లు నిందిస్తుంటే పట్టదా జగన్?

- నీ మీడియానే చెల్లి వ్యక్తిత్వ హననం చేస్తుంటే పట్టించుకోవా జగన్?
- చిన్నాన్నను హత్య చేసిన వాడికి టికెట్ ఇవ్వడం ధర్మమేనా?
- జగన్‌కు వివేకా భార్య సౌభాగ్యమ్మ బహిరంగలేఖ



పులివెందుల, మహానాడు:
వివేకా హత్యపై ఇప్పటివర కూ పెద్దగా మాట్లాడని ఆయన భార్య సౌభాగ్యమ్మ తొలిసారి సీఎం జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. చిన్నాన్నను హత్య చేసిన వారికి టికెట్ ఇవ్వడం ధర్మమేనా అని నిలదీశారు. సొంత పార్టీ, సొంత మీడియా జమిలిగా చెల్లెళ్లను వ్యక్తిత్వ హననానికి గురిచేస్తుంటే మౌనంగా ఉంటావా జగన్?అంటూ ప్రశ్నల వర్షం సంధించారు.

సౌభాగ్యమ్మ ఇంకా తన లేఖలో ఏమన్నారంటే...

“2009లో నువ్వు మీ తండ్రిని కోల్పోయినప్పుడు మనోవేదన అనుభవించావో.. 2019 లో నీ చెల్లి సునీత కూడా అంతే మనోవేదన అనుభవించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు మమ్మల్ని ఎక్కువగా బాధ పెట్టిన అంశం.. మన కుటుబంలోనీ వారే హత్యకు కారణం కావడం.

హత్యకు కారణం ఆయిన వాళ్లకు నువ్వు రక్షణగా ఉండటం, నిన్ను సీఎంగా చూడాలని ఎంతో తపించిన చిన్నాన్నను ఈవిధంగా నీ పత్రిక, నీ టీవీ చానెల్, నీ సోషల్ మీడియా, నీ పార్టీ వర్గాలు తీవ్ర రూపంలో మాట్లాడటం, చెప్పలేనంత విధంగా హననం చేయించడం ఇది నీకు తగునా ? న్యాయం కోసం పోరాటం చేస్తున్న నీ చెల్లెళ్ళను హేళన చేస్తూ.. నిందలు మోపుతూ, దాడులకు కూడా తెగబడే స్థాయికి కొంతమంది దిగజారుతుంటే.. నీకు మాత్రం పట్టడం లేదా?

సునీతకు మద్దతుగా నిలిచి పోరాటం చేస్తున్న షర్మిలను కూడా టార్గెట్ చేస్తుంటే.. నీవు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఎంటి ? కుటుంబ సభ్యునిగా కాకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా ఇదేనా నీ కర్తవ్యం ? ఇంకా బాధించే అంశం.. హత్యకు కారకులైన అయిన వారికి మరలా ఎంపీగా అవకాశాన్ని నీవు కల్పించడం. ఇది సమంజసమా ?

ఇటువంటి దుశ్చర్యలు నీకు ఏ మాత్రం మంచిది కాదు. ఇది నీకు తగినది కాదు అని విన్నవించుకుంటున్నా. హత్యకు కారకుడు ఆయిన నిందితుడు నామినేషన్ దాఖలు చేసినందున చివరి ప్రయత్నంగా న్యాయం ధర్మం ఆలోచన చేయమని నిన్ను ప్రార్థిస్తున్నా. రాగ ద్వేషాలకు అతీతంగా పరిపాలన చేస్తామని ప్రమాణం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిగా, న్యాయం, ధర్మం, నిజం వైపు నిలబడమని నిన్ను వేడుకుంటున్నా.” అని సౌభాగ్యమ్మ తన లేఖలో దీనంగా అర్థించింది.

# రాష్ట్రానికి పట్టిన పీడ వదిలించుకుందాం...

- చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం
- విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్
- జగ్గయ్యపేట అభ్యర్థి నామినేషన్‌కు హాజరు
- భారీ ర్యాలీకి తరలివచ్చిన కూటమి శ్రేణులు
- విజయోత్సవాన్ని తలపించిన కార్యక్రమం
- పాల్గొన్న పార్లమెంటు అధ్యక్షుడు నెట్టెం రఘురాం

జగ్గయ్యపేట:
ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటివరకు జరిగిన కూటమి అభ్యర్థుల నామినేషన్ల పర్వం వైసీపీ నాయకుల గుండెల్లో వణుకు పుట్టిస్తే జగ్గయ్యపేటలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ ర్యాలీతో తాడేపల్లి ప్యాలెస్‌లోని నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టీడీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. జగ్గయ్యపేట నియోజక వర్గ కూటమి అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ గురువారం జరిగింది. భారీ ర్యాలీగా పట్టణ పురవీధుల్లో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య ర్యాలీ సాగింది. శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఇంటిదగ్గర ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్‌కి చేరుకోవడా నికి దాదాపు 3 గంటల సమయం పట్టింది. ముక్త్యాల రోడ్, కన్యాకుమారి పాన్ షాప్ సెంట ర్ మొత్తం జనంతో కిక్కిరిసిపోయింది. కులాలు, మతాలకు అతీతంగా ముస్లిం మైనారిటీ మహిళలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. ప్రచార రథంపై రాజగోపాల్ తాతయ్యతో పాటు శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఉండగా, ప్రచార రథానికి ముందు రాజగోపాల్ తాతయ్య భార్య వాణి (అమ్మాజీ) మహిళా కార్యకర్తల తో నడుస్తూ ఉత్సాహం నింపారు. ఎన్టీఆర్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి కేశినేని శివనాథ్ మాట్లాడారు. రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించుకుందామని పిలుపునిచ్చారు. ఈ నామినేష న్ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపిస్తుందన్నారు. కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేర న్నారు. ఎన్టీఆర్ జిల్లాలో



ఏడు నియోజకవర్గాలలో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు కానుకగా అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తామంతా జిల్లా అధ్యక్షుడు నిత్యం రఘురాం అడుగుజాడల్లో నడిచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేటలో తాగునీరు, సాగునీరు పరిష్కరించడంతో పాటు, టిడ్కో ఇళ్లు 80 శాతం చంద్రబాబు పూర్తి చేశామని, 20 శాతం పనులు వైసీపీ గత ఐదేళ్లుగా చేయలేకపోయిందన్నారు. ఆ పనులు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజే స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ కూటమి నాయ కులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో
# బండారు బ్రదర్స్

కొత్తపేట,మహానాడు:
ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామం నుంచి కొత్తపేట కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు గురువారం ఆయన సోదరుడు జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం ప్రారంభించారు. తొలుత కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటే శ్వరస్వామిని దర్శించున్నారు. అనంతరం లొల్ల, మెర్లపాలెంలో ప్రచారం జరిగింది.



అమరావతి
కృష్ణా, గుంటూరు

7

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 26, ఏప్రిల్ 2024

## సంబరాల రాంబాబు ఓటమి తథ్యం

- ఆయన చేష్టలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది
- కన్నా ప్రజా పోరాటాలకు మద్దతుతో మేలు జరిగింది
- టీడీపీ రాష్ట్ర నాయకుడు కొర్రపాటి సురేష్

సత్తెనపల్లి, మహానాడు:

ఐదేళ్లుగా వైసీపీ దుర్మార్గాలను అరికట్టేందుకు ఆయా వర్గాలకు ప్రజాగళమై అండగా నిలిచిన కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరడం వల్ల ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరిగిందని టీడీపీ రాష్ట్ర నాయకుడు కొర్రపాటి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే సందర్భంలో అంబటి రాంబాబు చేష్టలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. మంత్రిగా పోలవరం పూర్తి చేయలేదని, రాష్ట్రంలో కనీసం ప్రాజెక్టులు సందర్శించలేదన్నారు. ఎమ్మెల్యేగా సత్తెనపల్లి గ్రామాల్లో పంచాయతీ నిధులు జగన్ స్వాహా చేస్తే నోరుమెదపకుండా పేదల వద్ద చందాలు వసూలు చేసి సంబరాలు చేసుకున్నారని మండిపడ్డారు. సత్తెనపల్లి ప్రజలంతా అంబటి రాంబాబును



డిపాజిట్లు గల్లంతయ్యేలా ఓడించి సంబరాలు చేసుకునేం దుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## ఏ మాత్రం ఆదమరిచినా గూండా రాజ్యమే

- వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు
- మూడు మండలాల నుంచి టీడీపీలోకి చేరికలు

వినుకొండ, మహానాడు:

ఈ ఎన్నికల్లో ప్రజలు ఏ మాత్రం ఆదమరిచినా రాష్ట్రం రౌడీల పాలవుతుందని వినుకొండ కూటమి అభ్యర్థి జి.వి.ఆంజనే



యులు అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా పల్నాడు ప్రాంతంలో చెలరేగుతున్న హింసే అందుకు సాక్ష్యమన్నారు. కొడుతున్నా, చంపుతున్నా, కాళ్లు, చేతులు విరగ్గొడుతున్నా పోలీసులు చోద్యం చూస్తుంటే ఇక ప్రజల ధన,మాన, ప్రాణాలకు భరోసానిచ్చేదెవరని ఆయన ప్రశ్నించారు. గురువారం వినుకొండ పట్టణం, బొల్లాపల్లి, నూజండ్ల మండలాల నుంచి అధికార వైకాపా వీడి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం, విఠంరాజుపల్లి వద్ద జీవీ అతిథిగృహం వేదికగా పెద్దఎత్తున చేరికలు జరిగాయి. బొల్లాపల్లి మండలం మేకలదిన్నె తండా నుంచి 10 కుటుంబాలు, వినుకొండ 2వ వార్డు సీతయ్య నగర్‌కు చెందిన 5 కుటుంబాలు, నూజండ్ల మండలం తిమ్మాపురం నుంచి 15 కుటుంబాలు, బొల్లాపల్లి మండలం కనుములచెరువు నుంచి 5 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడారు. ప్రజలను పీడిరచుకు తిన్న మహామహా నియంతలే కూలి పోయారని ఈ జగన్‌రెడ్డి ఓ లెక్కా ప్రశ్నించారు. ఓటుహక్కుతో ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని సాగనంపడం ఒక్కటే ప్రజల ముందున్న మార్గమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## ఈయన ఆంబోతు రాంబాబు...

- లిక్కర్ డాన్ అట...33 శాతం వాటా ఇవ్వాలట...
- ఇరిగేషన్ మంత్రిగా ఒక్క పన్కైనా చేశారా?
- ఇలాంటి వారు మనకు అవసరమా?
- సత్తెనపల్లి బహిరంగ సభలో వై.ఎస్.షర్మిలారెడ్డి ఫైర్

సత్తెనపల్లి, మహానాడు:

సత్తెనపల్లిలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి గురువారం బహిరంగ సభలో ప్రసంగించారు. అంబటి రాంబాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చారట. సాగర్ కాలువల ఆధునీకరణ చేస్తామన్నారు. రబీ సీజన్‌లో చివరి ఆయకట్టు వరకు ఇస్తామని చెప్పారు. ఆధునీకరణ పక్కన పెడితే క్రాప్ హాలీడేలు ఇచ్చారట. పంట నష్ట పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఇదేనా రైతుల మీద జగన్‌కున్న ప్రేమ. సత్తెనపల్లిలో అంబటి రాంబాబును గెలిపిస్తే ఏమైనా ప్రయోజనం ఉందా? ఈయన ఆంబోతు రాంబాబు. ఇరిగేషన్ మంత్రిగా కనీసం కాలువల ఆధునీకరణ చేయలేదని మండి పడ్డారు. నియోజకవర్గం కోసం ఒక్కరోజైనా పని చేశారా అని ప్రశ్నించారు. ఉన్న ప్రాజెక్టుల కు గేట్లు కొట్టుకుపోతుంటే కనీసం చర్యలు లేవు. నియోజకవర్గం మొత్తం మట్టి మాఫియా, ఇసుక మాఫియా. ఈయన లిక్కర్ డాన్..లిక్కర్ అమ్మకాల్లో 33 శాతం వాటా ఇవ్వాలట. ఇలాంటి వారు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ప్రతి పేద మహిళ కుటుంబానికి రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు, ప్రతి ఏటా లక్ష సాయం, 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు.

## బ్రాహ్మణపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- వైసీపీ దుర్మార్గ పాలనను తరిమికొట్టాలి
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మహానాడు:

అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణపల్లి సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. రాజుపాలెం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ప్రచారంలో తప్పెట్లతో గ్రామస్తులు స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. ప్రతి ఇంటిని, ప్రతి ఊరిని, ప్రతి ప్రాంతాన్ని నాశనం చేసిన చరిత్ర హీనుడు ఎవరంటే ముక్తకంఠంతో జగన్ పేరే చెబుతారన్నారు. ఆయన వచ్చాక రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయా యన్నారు. పారిశ్రామికవేత్తలను తమ కమిషన్ల కోసం జగన్‌రెడ్డి అంతగా వేధించాడు. అడ్డగోలు నిబంధనలతో



అర్హులకు సంక్షేమ పథకా లు దూరం చేశారు. వైసీపీ రౌడీ మూకలకు అడ్డే లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వాన్ని కులదోసేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో కూటమి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ ఆస్తులను దోచేస్తాడు

(మొదటిపేజీ తరువాయి..)

ఒకే కుటుంబంలో తల్లి, తండ్రి, కుమార్తె ముగ్గురు ఆత్మ హత్య చేసుకున్నారు. లక్ష్మీ ప్రసన్న హైదరాబాద్‌లో ఉండటంతో ఆమె బ్రతికిపోయింది. జగన్ రెడ్డి దుర్మార్గాలకు అంతులేకుండా పోయింది.

సుబ్బారావు కటుంబం ఆత్మహత్య చేసుకుందని తెలుసు కున్న వెంటనే తెలుగుదేశం పార్టీ రూ.5 లక్షలు ఆర్థిక సహాయం చేశాం. కుటుంబాన్ని ఓదార్చాం. లక్ష్మీ ప్రసన్నను ఆదుకుంటాం. ఆమెను చదివించి జీవితంలో స్థిరపడేలా తోడ్పాటు అందిస్తాం. పెద్దరెడ్డి పాపాలు సమాజాన్ని సర్వనాశం చేసే స్థాయికి చేరాయి. వైకాపాకు ఓటేస్తే...విధ్వంసమే. వైకాపా భూదందాలతో అన్యాయానికి గురైన కోవూరి లక్ష్మీ ఢిల్లీకి వెళ్లి ఇండియా గేటు వద్ద తన బొటన వ్రేలు కోసుకుంది. మీ జీవితాలు బాగుపడాలంటే మిథున్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి.

### అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసి రైతులను ఆదుకుంటాం:

అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే జగన్ రెడ్డి న్యాయం చేశాడా? 40 మంది చనిపోయాయా లేదా? జగన్ రెడ్డి న్యాయం చేయకపోతే.. 40 మందికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం చేశాం. జగన్ రెడ్డి కనీసం ఇల్లు కట్టించలేదు. అన్నమయ్య ప్రాజెక్టుకు దిక్కులేదు కానీ.. జగన్ రెడ్డి మూడు రాజధానులు కడుతానంటున్నాడు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా చేశారు. కానీ, మేం ఎన్నడూ జగన్ లాంటి దుర్మార్గమైన సి.ఎం ను చూడలేదు.

అన్నమయ్య డ్యాం కోట్టుకుపోవడానికి కారకులైన అమర్నాథ్ రెడ్డి. పెద్దిరెడ్డిలను ఓడించాలి. ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా రాకూడదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇక్కడే విజయోత్సవ సభ పెడుతాం. పనవ్కళ్యాణ్‌ను ఓడిస్తామని చెబుతున్నారు. మీ పౌరుషం లేదా. పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తామని కుట్రలు చేస్తున్న వారికి మీ సత్తా చూపించాలి. రైతుల కోసం అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తాం. బాధితులకు నష్టపరిహారం ఇస్తాం. పునరావాసం కల్పించి వారిని ఆదుకుంటాం. రైతును రాజును చేస్తాం. ప్రతీ రైతుకు అన్నదాత కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

### పాపాల పెద్దిరెడ్డి ద్వారా మద్యం డబ్బులు తాడేపల్లి ఫ్యాలెస్ చేరాయి

తెలుగుదేశం పార్టీ హయాంలో క్వార్టర్ బాటిల్ రూ.60 రూపాయలు. నేడు అది కాస్తా రూ.200 అయ్యింది. పెరిగిన డబ్బులు ఎవరి జోబుల్లోకి వెళ్లాయి. పాపాల పెద్దిరెడ్డి ద్వారా ఆ డబ్బులు జగన్ రెడ్డి ప్యాలెస్ కు చేరాయి. రాష్ట్రంలో ధరలు, కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. మా వద్ద అనుభవం ఉంది. చేయాలనే పట్టుదల ఉంది. రాష్ట్రం బాగుపడాలి. అందుకే అందరూ కలిశాం. పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర బాగు కోసం ఆలోచించే వ్యక్తి. 2014 లో ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్డీయేకు సహకరించిన వ్యక్తి పవన్ కళ్యాణ్. నేను జైల్లో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ స్వచ్ఛందంగా వచ్చి ఒక మాట చెప్పారు.

పొత్తులు వల్ల లాభాలు, నష్టాలు భేరీజు వేసుకోకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చేయాలని చెప్పాడు. కూటమి పొత్తుకు అదే నాంది. బీజేపి, టిడిపి, జన సేనలు కలిసింది మా కోసం కాదు. రాష్ట్రం కోసం. కిరణ్



కుమార్ రెడ్డి సి.ఎంగా ఉన్నప్పుడు ఏ ముస్లిం సోదరుడికైనా అన్యాయం జరిగిందా? టిడిపి హయాంలో మైనారిటీలకు అన్యాయం జరిగిందా? ముస్లింలలో అపోహలు సృష్టించి మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్న పార్టీ వైసీపీ.

### డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం.

జగన్‌రెడ్డి హడావిడి జిల్లాల పునర్వ్యభజనతో మీకు అన్యాయం జరిగిందా.. లేదా? జరగడానికి పాపాల పెద్దిరెడ్డి కారణం కాదా? మీకు న్యాయం కావాలా లేదా? ఈ జిల్లా వాసులు కిరణ్ కుమార్ రెడ్డి, బాలసుబ్రమణ్యం లను గెలిపించండి. మీకు నాయ్యం చేసే బాధ్యత మాది. ప్రజాభిప్రాయం ప్రకారం పాలన చేయాలి. అధికారం ఉంది కదాని ఇష్టానుసారం చేస్తే ఇలానే సమస్యలు వస్తాయి. ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుంది. జగన్ రెడ్డిపై తిరుగుబాటు రాజంపేటలో చూస్తున్నా. రాయలసీమలో తిరుగుబాటు మొదలైంది. అన్ని సీట్లు మనమే గెలుస్తున్నాం. డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం.



### వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి గులకరాయి గాయానికి మీరే చికిత్స చేయాలి

2019 లో బాబాయిని గొడ్డలితో చంపి రాజకీయం చేశాడు జగన్ రెడ్డి. హు కిల్డ్ బాబాయి? బాబాయిని ఎవరు చంపారో మీకు తెలిస్తే చేతులెత్తండి. బాబాయిని ఎవరు చంపారో మీకు తెలుసు..కానీ, జగన్ రడ్డికి తెలియదంట. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామా వేశాడు. ఇప్పుడు గులకరాయి డ్రామా వేస్తున్నాడు. గులకరాయి గాయం రోజురోజుకు పెద్దదవుతోంది. రేపు రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి ఆ గాయానికి చికిత్స మీరు చేయాలి.

### రాజంపేటలో మెడికల్ కాలేజీ కట్టిస్తాం

రాజంపేట జిల్లా కేంద్రం అయితే మెడికల్ కాలేజీ వస్తుంది. ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. రాజంపేటను ఒక మంచి నగరంగా తీర్చిదిద్దే బాధ్యత మాది. అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. మాచుపల్లి బ్రిడ్జి పూర్తిచేస్తాం, ఓబిలి-టంగుటూరు హైలెవల్ బ్రిడ్చి ఏర్పాటు చేస్తాం. జర్రికోన ప్రాజెక్టు పూర్తి చేసి సుండుపల్లి మండలానికి త్రాగునీరు, సాగునీరు ఇస్తాం, గాలేరు-నగరి కాలువలు పూర్తిచేసి కృష్ణా జలాలను తీసుకొస్తాం. విభజన తర్వాత ఒంటిమిట్టను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశాం. బ్రహ్మాండమైన రామాలయాన్ని కట్టాం.

### మహాశక్తితో మహిళలను ఆదుకుంటాం

మేం సూపర్ సిక్స్‌తో ముందుకొస్తున్నాం. ఆడబిడ్డలకు మహాశక్తితో ఆడబిడ్డ నిధి కింది నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ప్రతీ బిడ్డకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తాం. ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. ధరలు పెరిగిపోయాయి. ప్రతీ ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చి ఆదుకుంటాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం.

### యువగళంతో యువతకు న్యాయం చేస్తాం...

యువతకు ఉద్యోగాలు వచ్చాయా? వస్తాయని నమ్మకం ఉందా? మేం వస్తానే మెగా డీఎస్సీ పైనే మొదటి సంతకం పెడుతాం. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం.

### జగన్ కట్టింది ఊళ్లు కాదు..గూళ్లు.

జగన్ కట్టింది ఊళ్లు కాదు..గూళ్లు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇళు కట్టిస్తాం. నెలకు రూ.4 వేల ఫింఛన్ ఇస్తాం. జూలై నుంచే అమలు చేసి 4 నెలలు బకాయిలు ఇస్తాం. మొదటి తారీఖునే ఇంటివద్దకే తెచ్చిస్తాం. తెలుగుదేశం పై నిందలు వేయడానికి వృద్ధులను ఇబ్బందులకుగురిచేస్తున్నారు. ప్రజలకు మేలు జరిగేలా కూటమి సభ్యులు చర్చించుకుని మేం చేయగలిగిందంతా చేస్తాం. హలో ఏపీ...బాయ్ బాయ్ జగన్.



8

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 26, ఏప్రిల్ 2024


## ఇనుమెళ్లలో వైసీపీ మూకల దాడి దారుణం

- తక్షణమే నిందితులపై చర్యలు తీసుకోవాలి
- బాధిత టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం
- నరసరావుపేటలో పరామర్శించిన లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట, మహానాడు:
ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై రాళ్లు, ఆయుధాలతో వైసీపీ మూకలు చేసిన దాడి అరాచకం దారుణమని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం ఇనిమెళ్ల గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై దాడిని ఆయన తీవ్రంగా ఖండిరచారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో గొడవ లు సృష్టించడం బాధాకరమన్నారు. ఎవరైతే ఈ ఘటనకు పాల్పడ్డారో వారికి, సూత్రధారుల కు కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఘటనలో గాయపడిన టీడీపీ కార్యకర్త లు సీతారామాంజనేయులు, చలమయ్య, నాగార్జున, నాగేశ్వరరావు, కుమారిని గురువారం నరసరావు



పేట నెల్లూరి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, అమూల్య ఆసుపత్రులలో పరామర్శించారు.
వారి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు ఫోన్లో కోరారు. మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## ఐదేళ్లు అరాచకాలు చాలు కాకాణి...

- సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీని వీడుతున్న శ్రేణులు
- సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలోకి వలసలు

సర్వేపల్లి, మహానాడు:
ఐదేళ్లు నియోజకవర్గంలో అరాచకాలు చాలు...ఇక మేం భరించలేమంటూ సర్వేపల్లి నియోజకవర్గంలోని వైసీపీ కార్య కర్తలు, నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. వెంకటాచలం, ముత్తుకూరు, పొదలకూరు మండలంలో ఆయన అక్రమాలు చెప్పనలవి కాకుండా ఉన్నాయ ని దుయ్యబడుతున్నారు. తమకే ఆ పార్టీలో ఉండటం సిగ్గుగా ఉందని అంటున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నాయకత్వంలోనే సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగు తుందనే అభిప్రాయంతో ఆయన సమక్షంలో టీడీపీలో చేరుతున్నారు. గురువారం నెల్లూరు వేదాయపాళెం లోని సోమిరెడ్డి కార్యాలయంలో వెంకటాచలం మండలం అనికేపల్లి పంచా యతీ గొలగమూడి ఎస్సీ కాలనీకి చెందిన 13 కుటుంబాలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు.
టీడీపీలో చేరిన వారిలో తాళ్లూరు వెంకట రమణయ్య, దారా రవి, దారా రామయ్య, పాళెపు చినరమణయ్య, తాల్లూరు



చినరమణయ్య, కమతం రమేష్, ఆసాది బుజ్జి, బాణాల మస్తాన్, దారా వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పెదకూరపాడు అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్ నామినేషన్

పెదకూరపాడు:
పల్నాడు జిల్లా పెదకూరపాడు కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న భాష్యం ప్రవీణ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా అశేష ప్రజానీకం మధ్య ర్యాలీ గా అమరావతి పట్టణం అంబేద్కర్ కూడలి నుంచి బయలుదేరారు. అమరావతి అంబేద్కర్ విగ్రహ కూడలి నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ లింగాపురం, పరస, 75 తాళ్లూరు మీదు గా పెదకూరపాడు అంబేద్కర్ విగ్రహ కూడలి, పెదకూరపాడు తహసీల్దారు కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో పల్నాడు జిల్లా టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, కూటమి నేతలు బోనబోయిన శ్రీనివాస్, ఎం.ఎ.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదకూరపాడు



తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి భాష్యం ప్రవీణ్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## దర్శి ప్రాంత అభివృద్ధే కూటమి లక్ష్యం

- ప్రజల ఆదరణ చూస్తే ఆనందంగా ఉంది
- గెలిపించే బాధ్యత తీసుకుంటే ప్రజాసేవ చేస్తా
- కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

ప్రకాశం జిల్లా దర్శి, మహానాడు:
దర్శి నియోజకవర్గం దొనకొండ మండలం ఆరవల్లిపాడు, తెల్లపాడు, నల్ల బూతులపాడు గ్రామ పంచాయతీలలో గురువారం ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. పొలాలకు డొంక రోడ్లన్నీ గ్రావెల్ రోడ్లుగా మారుస్తామని, తాగునీటి కష్టాలు తీర్చి మౌలిక సదుపాయాలు



కల్పించడమే కూటమి లక్ష్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభు త్వంలో దర్శి ప్రాంతం అభివృద్ధిలో పరుగులు తీయనుందని తెలిపారు. ఈ ప్రాంతం అంతా మెట్ట ప్రాంతమని, సాగునీరు లేదు...తాగడానికి కూడా సరైన నీరు దొరకడం లేదని, కూటమి ప్రభుత్వం వస్తే ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వాలన్న లక్ష్యంతో మన ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళు తుందన్నారు. నవరత్నాల పేరుతో దోపిడీ చేసే తత్వం చంద్రబాబుకు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావటం, ప్రతి గ్రామంలో మహి ళల ఆదరణ చూస్తే ఆనందంగా ఉందన్నారు. నాడి పట్టిన డాక్టర్‌గా దర్శి ప్రాంత సమస్యలు తెలుసుకున్నాను...నన్ను గెలి పించే బాధ్యత తీసు కుంటే మీ ఆడబిడ్డగా ఒక సేవకురాలిగా ఇక్కడే ఆసుపత్రి నిర్మించి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, కమ్మ వెంకట సుబ్బులు, నాగులపాటి గాలెమ్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినుకొండ: ఈపూరు మండలం కొచెర్ల గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు, ఉమ్మడి జిల్లా జనసేన కోఆర్డినేటర్ నిశ్శంకర శ్రీనివాసరావు



## వైసీపీ దాడి బాధితులకు పరామర్శ

వినుకొండ, మహానాడు:
వినుకొండ మండలం నాగులవారం గ్రామంలో అరాచక దాడుల్లో గాయపడి వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురువారం వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## మాఫియా పాలనపై జనంలో తిరుగుబాటు మొదలైంది

- జగన్ పాలన నుంచి విముక్తి రాబోతోంది
- ఫ్యాన్ రెక్కలు విరగటం ఖాయం... కూటమి రావటం తథ్యం
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు:
రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారంలో సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. సైకో పాలనను తరిమికొట్టి ఓడిరచేందుకు ప్రజలందరూ సంసిద్ధంగా ఉన్నారు. ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయమన్నారు. కరెంటు చార్జీలు, నిత్యావసర సరుకులు పెరిగి ఆర్థిక భారం మోపారని, కూటమి ప్రభుత్వం రాగానే ధరలు తగ్గిస్తామని చెప్పారు. సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు...అభివృద్ధి ఉంటే ప్రజలు మీ పాలనపై ఎందుకు విసుగు చెందుతారని ప్రశ్నించారు. ఎప్పుడెప్పుడు దిగిపోతుందా అని ఆంధ్రప్రదేశ్, సత్తెనపల్లి ప్రజలు ఎదురు చూస్తున్నారు. శాండ్, ల్యాండ్, మైన్, వైన్ మాఫియాలు తప్ప ఐదేళ్ల జగన్



పాలనలో బాగుపడిరది ఎవరు? అందుకే జనంలో తిరుగుబాటు మొదల్కెంది...జగన్ పాలన నుంచి విముక్తి ఎప్పుడెప్పుడా అని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పాలన కావాలా..కూటమి పాలన కావాలో ఆలోచించాలని, కూటమిని గెలిపించుకుని రాష్ట్ర చరిత్రను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిద్దామని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

- వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వైసీపీని తరిమికొట్టాలి
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్

పెనమలూరు, మహానాడు:
పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు టౌన్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన తెదేపా, జనసేన, బీజేపీ నాయకుల, కార్యకర్తల సమావేశానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.
మన బిడ్డలకు భవిష్యత్తు ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, ఈ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు, వ్యవస్థలు అణిచివేతకు గురయ్యా రన్నారు. కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో తెదేపా నగర సాధికార రాష్ట్ర అధ్యక్షుడు జంపన వీర శ్రీనివాస్, నగర పంచాయతీ మాజీ చైర్మన్‌లు జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ కుదూస్, టౌన్ పార్టీ అధ్యక్షుడు జంపాన గురునాధరావు, క్లస్టర్ ఇన్‌చార్జి కూనపరెడ్డి వాసు, మైనార్టీ సెల్ కార్య దర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, నగర పంచాయతీ కౌన్సిల ర్లు పలియాల శ్రీనివాసరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు రఫీ, నజీర్, జిల్లా అధికార ప్రతినిధి కొండా ప్రవీణ్, బూరెల నరేష్, జనసేన



మండల పార్టీ అధ్యక్షుడు జరుగు ఆదినారాయణ, జనసేన నాయకులు బొప్పన ప్రసాదు, జనసేన వీరమహిళలు, మైనార్టీ నాయకులు, బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు పోలీసు ఎన్నికల పరిశీలకులుగా డీఐజీ అజిత్‌సింగ్

పల్నాడు, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పల్నాడు జిల్లాకు ఎన్నికల పోలీసు పరిశీలకులుగా డీఐజీ అజిత్‌సింగ్‌ను నియమించారు. ఈ సందర్భంగా పలనాడు జిల్లాకు వచ్చిన అజిత్ సింగ్‌కు పోలీసు యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికింది. ఈ మేరకు నరసరావుపేట లోని మునిసిపల్ గెస్ట్ హౌస్‌లో పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల నియమావళి అనుసరించి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు కలిసి చర్చించారు.
సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.



## నరసరావుపేట పార్లమెంటు టీడీపీ ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా జంగా

నరసరావుపేట, మహానాడు:
నరసరావుపేట పార్లమెంటు టీడీపీ ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని నియమిస్తూ పార్టీ అధినేత చంద్ర బాబు ఉత్తర్వులు జారీ చేశారు. రెండుసార్లు గురజాల ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికయ్యారు. వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్‌గా కూడా పని చేశారు. వైసీపీతో విభేదించి టీడీపీలో చేరారు. నరసరావుపేట పార్లమెంటు, ఏడు అసెంబ్లీ స్థానాలు గెలిచి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని జంగా ఈ సందర్భంగా చెప్పారు.





## విజయవాడ నూతన సీపీ, డీజీ బాధ్యతలు

విజయవాడ, మహానాడు:
విజయవాడ నూతన సీపీగా పి.హెచ్.డి.రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. అలాగే నూతన ఇంటెలిజెన్స్ నూతన డీజీగా 1994 బ్యాచ్‌కు చెందిన కుమార్ విశవజిత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2006 బ్యాచ్‌కు చెందిన ఆయన నిబంధనలు పాటించే అధికారిగా పేరుపొందారు. విజయ వాడలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వ హించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు.

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 26, ఏప్రిల్ 2024



**పులివెందుల, వైఎస్సార్ జిల్లా:**
**పులివెందుల పర్యటనలో సీఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కమలాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత వీరశివారెడ్డి**



**చంద్రగిరి:** టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా అగ్రహారం(సదరన్ స్పైస్) కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు జరిగిన ర్యాలీకి జనం పోటెత్తారు.

# ఇది జగనాసుర రక్త చరిత్ర

(మొదటిపేజీ తరువాయి..)

ఆనాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్టుగా

వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో A 1 నిందితుడిగా అభియోగాన్ని ఎదుర్కొంటూ, అప్రూవర్‌గా మారిన దస్తగిరి స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు. దీనితో ఇది జగనాసుర రక్త చరిత్ర అని తేట తెల్లమయ్యిందన్నారు.

గురువారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... తన చిన్నాన్న హత్యకు ముందు అవినాష్ రెడ్డి ఎలా చెబితే అలా చేయమని జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని, ఎవరైతే తప్పు చేసి తన తప్పు తెలుసుకుని అప్రూవర్‌గా మారిన దస్తగిరి చేసిన ప్రకటనను పరిశీలిస్తే ఈ హత్య వెనుక ఉన్నది జగన్మోహన్ రెడ్డేనని స్పష్టమవుతుందన్నారు. గతంలోనూ అనేక అనుమానాలు ఉన్నాయి. అర్ధరాత్రి, తెల్లవారుజామున అవినాష్ రెడ్డి ఫోన్ నుంచి కాల్స్ ఎక్కడకు వెళ్లాయన్న ప్రశ్నలకు సమాధానం లేకుండా పోయింది. ఆధారాలన్నీ అంత క్లియర్‌గా ఉన్నప్పటికీ, అర్థం కావడం లేదా? అని రెండురోజుల క్రితం వైఎస్ షర్మిలారెడ్డి ప్రజలను ఉద్దేశించి అన్నారు.

మీ కుటుంబానికి న్యాయం జరిగిందంటేనే ఓట్లు వేయమని, న్యాయం జరగకపోతే ఓట్లు వేయవద్దంటున్న జగన్మోహన్ రెడ్డి తన సొంత కుటుంబంలోనే హత్యా రాజకీయాలను ప్రోత్సహించి అధికారంలోకి వచ్చిన వ్యక్తి అని, అటువంటివాడు ప్రజలకేమీ న్యాయం చేస్తాడని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. హింస నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న జగన్మోహన్ రెడ్డి ఏ కుటుంబానికైనా మంచి చేయగలరా? అంటూ నిలదీశారు.

గత ఎన్నికల్లో వెన్నంటే ఉన్న సొంత తల్లి, ఇప్పుడు అమెరికాకు వెళ్ళిపోయింది. గతంలో ఎన్నికల ప్రచారంలో అన్ని విధాలుగా సహకరించిన సొంత చెల్లి ఇప్పుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డికి రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్లిపోయింది. జగన్మోహన్ రెడ్డి తన రక్త చరిత్రను ఎంతగా దాయాలనుకుని ప్రయత్నిస్తున్న దాగదన్నారు.

## యధాలాపంగా నిజాన్ని చెప్పిన జగన్మోహన్ రెడ్డి

జగన్మోహన్ రెడ్డి ఇటీవల కడప ఎన్నికల సభలో పాల్గొని, యధాలాపంగా నిజాన్ని చెప్పేశారని రఘురామ కృష్ణంరాజు అన్నారు . వైఎస్ వివేకానంద రెడ్డి హంతకులు ఎవరో ప్రజలకు తెలుసునని , అనవసరంగా అవినాష్ రెడ్డి పై నిందలు వేస్తున్నారన్న ఆయన, చెప్పకనే నిజాన్ని చెప్పేశారని అపహాస్యం చేశారు. దస్తగిరి చెప్పిన దాని ప్రకారం జగన్మోహన్ రెడ్డి మాటలు విన్న తర్వాత, కడప ఎన్నికల ప్రచారసభలో జగన్మోహన్ రెడ్డి నిజమే చెప్పారని పిస్తోందన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హంతకులు ఎవరోనన్న పచ్చి నిజాన్ని జగన్మోహన్ రెడ్డి స్వయంగా బయటపెట్టారన్నారు.

దస్తగిరి ప్రకటన, న్యాయస్థానంలో సిబిఐ దాఖలు చేసిన చార్జిషీట్ లోని విషయాలు కో రిలేటెడ్‌గా ఉన్నాయని గుర్తు చేశారు. అర్ధరాత్రి, తెల్లవారుజామున అవినాష్ రెడ్డి ఫోను నుంచి కాల్స్ వెళ్లాయని సిబిఐ గుర్తించింది. తెల్లవారుజామున మేనిఫెస్టో రూపకల్పనపై సమావేశం జరుగుతుండగా, జగన్మోహన్ రెడ్డికి ఫోను రావడంతో ఆయన సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయి, తిరిగివచ్చిన అనంతరం బాబాయి చని పోయారని చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లం రెడ్డి సిబిఐకి ఇచ్చిన రికార్డెడ్ స్టేట్మెంట్ ఉంది. వీటన్నింటిపై ప్రజలకు అనుమానం రావడం సహజం.

నిజానికి అతి దగ్గరగా నిజాన్ని దాటి కూడా ఆనవాళ్లు స్పష్టంగా ఉన్నాయని వైఎస్ షర్మిలా రెడ్డి ఇటీవల చక్కటి ప్రశ్నను సంధించారని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. గూగుల్ టేక్ అవుట్ 50 నుంచి 1000 మీటర్ల తేడాను చూపెడుతుందని కడప ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొనగా, అటువంటప్పుడు గూగుల్ టేక్ అవుట్ నీ ఇల్లే ఎందుకు చూపెడుతుందనీ షర్మిలా రెడ్డి ప్రశ్నించారన్నారు. నీ ఇంట్లో జరిగినట్టు కాకుండా 50 మీటర్ల నుంచి 1000 మీటర్ల దూరం అవతల చూపించవచ్చు కదనని నిలదీశారన్నారు. గూగుల్ మ్యాప్స్ నిర్దేశిత ప్రదేశానికి పది మీటర్ల దూరాన్ని చూపెడతాయని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

ఈరోజు ప్రతి ఒక్కరూ గూగుల్ మ్యాప్ ఆధారంగానే, అడ్రస్ కనుక్కొని ఇతరుల ఇళ్లల్లోకి వెళ్తున్నారని గుర్తు చేశారు. సహజంగా ప్రతి ఇంటి కాంపౌండ్ పది మీటర్లు అంటే 30 అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని, అందుకే పది మీటర్ల డిస్టెన్స్ ను చూపెడుతుందని పేర్కొన్నారు. వైఎస్ వివేకా హత్య వెనుక ఆ జంట ప్రమేయం ఉందని అన్ని వేళ్ళు అటువైపే చూపెడుతున్నాయన్నారు. సొంత వాళ్లనే కడతేర్చిన నాయకులు మనకు మంచి చేస్తారంటే నమ్మి ఓటు వేయగలమా అంటూ రఘు రామకృష్ణం రాజు ప్రశ్నించారు.

## అందరూ సౌమ్యులే... నేనొక్కడినే దేశద్రోహి, రాజ ద్రోహినా? జగన్మోహన్ రెడ్డి

జగన్మోహన్ రెడ్డి ఇటీవల ప్రతి సభలో స్థానిక వైకాపా అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ... మంచివాడు, సౌమ్యుడని పేర్కొనడం పట్ల రఘు రామకృష్ణంరాజు ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైకాపాలో అందరూ మంచివాళ్లేనట... అందరూ సౌమ్యులేనట... నేనొక్కడినే దేశద్రోహిని, రాజ ద్రోహినా జగన్మోహన్ రెడ్డి అంటూ నిలదీశారు. అయితే మంచివాడు లేకపోతే సౌమ్యుడు అని తప్ప మరొక మాట చెప్పడం లేదంటూ జగన్మోహన్ రెడ్డి తీరును ఎండగట్టారు. తనకు తండ్రి సమానుడట కానీ ఆయన్ని మాత్రం అన్నా అని పిలుస్తారట అంటూ ఎద్దేవా చేశారు. అతని భాష అతనిది, అతని మైండ్ అతనిది. అందరూ సౌమ్యులే అయితే మరి నన్నెందుకు పుట్టినరోజు ఎత్తుకెళ్లిపోయి అంత దారుణంగా హింసించావు... చంపాలని చూసావు. బాబాయిని లేపేసినట్లుగా లేపేయమని ఎందుకు నీ వందిమాగాదులను ఆదేశించావు జగన్మోహన్ రెడ్డి అంటూ రఘురామకృష్ణంరాజు సూటిగా ప్రశ్నించారు.

సౌమ్యులందరికీ నాయకత్వం వహించే సూపర్ సౌమ్యుడివైన నీవు ముందు నీ గురించి నువ్వు ఏమనుకుంటున్నావో చెప్పు అంటూ నిలదీశారు. మరి నన్ను ఎందుకు చంపించాలనుకున్నావు... కాళ్లు బద్దలయ్యేలా కొట్టించి, చూసి ఆనందించిన తర్వాత చంపేయమని చెప్పావు. ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దయవల్ల నేను బ్రతికి బయటపడ్డాను. ఈ విషయం గురించి మాట్లాడవద్దని అనుకున్నాను. కానీ నువ్వు అందరినీ సౌమ్యులు అని చెబుతుంటే, ఇప్పుడు మాట్లాడుతున్నాను. అందుకే ఈ విషయమై ప్రత్యేకంగా నిన్ను ప్రశ్నిస్తున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## వైఎస్ వివేకా హంతకులెవరో తెలిసిన తర్వాత రాయలసీమలోను కూటమిదే ప్రభంజనం

వైఎస్ వివేకానంద రెడ్డి హంతకులెవరో తెలిసిన తరువాత రాయలసీమ ప్రజల వైఖరిలోను స్పష్టంగా మార్పు కనిపిస్తుందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తిరుమలకు వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. దేవాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత కాఫీ సేవిస్తూ, అక్కడికి విచ్చేసిన రాయలసీమ ప్రాంతం తో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో ముచ్చటించటం జరిగిందన్నారు.

ఇప్పటివరకు కోస్తాంధ్రలో కూటమి స్వీప్ చేస్తుందని, రాయలసీమ ప్రాంతంలో కాసింత టైట్ ఫైట్ ఉంటుందని భావించాము. కానీ తిరుమలలో భక్తులతో మాట్లాడిన తర్వాత రోజు వారీగా వైకాపా గ్రాఫ్ పతనమవుతున్నట్లు వారి మాటల ద్వారా తెలిసిందన్నారు.. కుల మతాలకతీతంగా రాయలసీమ ప్రాంత ప్రజలు హత్యా రాజకీయాలను చేసే జగన్మోహన్ రెడ్డి వంటి నాయకులను పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా ప్రజాభిప్రాయం రూపం లో వ్యక్తం అవుతోందన్నారు . ఇంకా రాయలసీమ ప్రాంతంలో జగన్మోహన్ రెడ్డి వంటి వారికి అవకాశాన్ని ఇస్తే, మన పరువు పోతుందని ఆ ప్రాంత ప్రజలు భావిస్తున్నారన్నారు.

రాయలసీమ ప్రాంతానికి కూడా జగన్మోహన్ రెడ్డి తీవ్ర అన్యాయాన్ని చేశారని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. రాయలసీమ రైతాంగ సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అధికారంలో డిప్ ఇరిగేషన్ వ్యవస్థను ప్రోత్సహించారని గుర్తు చేశారు. రాయలసీమ ప్రాంతాన్ని బంగారు మయం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డిని నమ్మి ఓటేసినందుకు ఇత్తడి చేశారని స్థానికులు మండిపడుతున్నారన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజల మనోభావాలను తెలుసుకున్న తర్వాత రాష్ట్రంలో కూటమి 150 స్థానాలతో తిరుగులేని విజయాన్ని సాధించడం ఖాయమని అనిపిస్తోందన్నారు.

రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో చూసినా కూటమి నేతలు నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ లా ప్రభంజనమే కనిపిస్తుందని, వినిపిస్తోందని రఘురామకృష్ణంరాజు తెలిపారు. ప్రజల్లో పెను మార్పు వచ్చిందన్న ఆయన, ప్రజల ఆస్తులు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో వారి పేరిట ఉంటాయన్న గ్యారెంటీ లేదు.. ఎవరైనా లిటిగేషన్ పెడితే, ఆస్తులు హరించుకుపోయే ప్రమాదం ఉందన్నారు. నాసిరకమైన మద్యం వల్ల మగువల మాంగల్యాలు తెగిపోతున్నాయన్నారు. మన ఫోటోలతో కూడిన భూమి పత్రాలు మన చేతికి అందాలన్న, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలన్న ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపక తప్పదన్నారు. ప్రజలు చాలా విజ్ఞులని, విజ్ఞతతోనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు .

## నాపై ఇంకా అక్కసు తగ్గలేదు

జగన్మోహన్ రెడ్డికి నాపై ఇంకా అక్కసు తగ్గలేదని, అందుకే తెలుగుదేశం పార్టీ ముసుగులో వైకాపా మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దించారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. నరసాపురం పార్లమెంట్ టికెట్ నాకు రాకుండా చేసింది జగన్మోహన్ రెడ్డే నని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. నాకు టికెట్ రాకుండా అడ్డుకోవడంలో జగన్మోహన్ రెడ్డి ప్రమేయం లేకపోతే, సాక్షి దినపత్రికలో రాసినట్టే ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఏ పార్టీ నుంచి ఎంపీ సీటును నాకు దక్కదని సాక్షి దినపత్రికలో రాశారు.

పొత్తులో భాగంగా నరసాపురం స్థానం బిజెపికి వెళ్తుందని సాక్షి దినపత్రికలో రాశారంటే, పొత్తులో భాగంగా ఆ పార్టీకే వెళుతుందని, నాకు టికెట్ ఇవ్వరని సాక్షి దినపత్రికకు ఎలా తెలుసునంటూ ప్రశ్నించారు. నాకు టికెట్ రాకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయినా జగన్ మోహన్ రెడ్డి, నేను ఉండి అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కూడా నాపై అనధికారికంగా మరొక అభ్యర్థిని పోటీ చేయిస్తున్నారన్నారు. దీనితో జగన్మోహన్ రెడ్డి, నన్ను చూసి

ఎంతగా భయపడుతున్నారో ఇట్టే అర్థమవుతుందన్నారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో వైకాపా తరపున ఇప్పుడు బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉన్నారన్నారు.

అధికారికంగా ఒక అభ్యర్థి ఉంటే, అనధికారికంగా మరొక అభ్యర్థి ఉన్నారన్నారు. నాకు ఒకప్పటి మిత్రుడైన శివరామరాజు 20 వేల మందికి భోజనాలు పెట్టి భారీ ఎత్తున ఖర్చు చేసి, టిడిపి ముసుగులో వైకాపా మద్దతుతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారన్నారు. శివరామరాజుకు జగన్మోహన్ రెడ్డి మళ్ళీ నేను ముఖ్యమంత్రి కాబోతున్నానని, మీకు చక్కటి స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసిందన్నారు. ఈ ఎన్నికలు జగన్ కావాలా?, జగన్ పోవాలా?? అనే ప్రాతిపదికపై జరుగుతున్నాయన్న రఘురామకృష్ణంరాజు, జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకులు అందరికీ కీలక ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడు అని, జగన్ సమర్థకులకు జగన్మోహన్ రెడ్డి ప్రతినిధి అని తెలిపారు.

జగన్మోహన్ రెడ్డిని కావాలనుకునేవారు అన్ని నియోజక వర్గాలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తారని, జగన్మోహన్ రెడ్డి దరిద్రం వదిలించుకోవాలనుకునే ఎక్కువ స్థానాలలో పోటీ చేస్తున్న తెదేపా ఎన్నికల గుర్తు సైకిల్ పై, జనసేన ఎన్నికల గుర్తు గ్లాస్, బిజెపి ఎన్నికల గుర్తు కమలంపై ఓటేస్తారన్నారు. కూటమి నాయకుడిగా చంద్రబాబు నాయుడుని బలపరచాలనుకునే ఓటర్లంతా రాష్ట్రంలో ఎక్కడైనా ఇలా తెదేపా ముసుగులో వైకాపా బలపరిచిన అభ్యర్థులు పోటీలో ఉంటే వారిని పట్టించుకోకుండా, దయచేసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి ముసుగులో జగన్మోహన్ రెడ్డి దగ్గర మాట తీసుకుని, వైకాపా ప్రభుత్వం వస్తే పదవులను అనుభవించాలనుకునే వారిని ఓడించాలని కోరారు.

జగన్మోహన్ రెడ్డిని కావాలనుకునే వారికి ఉండి నియోజక వర్గంలో రెండు ఆప్షన్లు ఉన్నాయని తెలిపారు. వైకాపా తరపున పోటీ చేస్తున్న నరసింహారాజు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని, శివరామరాజుకు రెండు రెక్కల ఫ్యాన్ గుర్తు ఇస్తారేమో తెలియదు కానీ ప్రస్తుతానికి ఆయన గుట్టు తెలిసిందని, గుర్తు తెలియదన్నారు. జగన్మోహన్ రెడ్డి అభిమానులకు బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉండగా, కూటమి నాయకులకు కార్యకర్తలకు తెదేపా తరుపున ఒకే ఒక అభ్యర్థిగా నేనున్నానని తెలిపారు . టిడిపి ముసుగులో తెదేపా కార్యకర్తల వద్దకు రావాలని భావిస్తున్న వారికి ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సరైన సమాధానం చెబుతారన్నారు.

ఉండి నియోజకవర్గం కార్యకర్తలు అంటేనే తెలుగుదేశం పార్టీకి కట్టుబడిన కార్యకర్తలను పేర్కొన్నారు. టిడిపి ముసుగులో వైకాపా పార్టీతో కలిసి టిడిపి రెబెల్ అభ్యర్థిని చెప్పుకొని తిరిగితే నిజమైన టిడిపి కార్యకర్తలు నమ్మరన్నారు. 20వేల మందికి చక్కటి విందు భోజనాన్ని ఏర్పాటు చేసినా, ఆ విందు భోజనానికి హాజరైన వారిలో ఎక్కువ మంది వైకాపా కార్యకర్తలే ఉన్నారన్నారు. విందు భోజనం అంటే ఎవరైనా వస్తారని, ఓటు మాత్రం వేయరని శివరామరాజు గుర్తిస్తే మంచిదన్నారు. ఎవరైనా టిడిపి కార్యకర్తలు శివరామరాజు ఇచ్చిన విందు భోజనానికి తెలియక హాజరైతే, మన గుర్తు సైకిల్ గుర్తు అని గుర్తించాలన్నారు.

ఇదే పరిస్థితి నెలకొన్న నియోజకవర్గాలలోని కార్యకర్తలంతా మనది సైకిల్ గుర్తు అని, సైకిల్ గుర్తుపైనే ఓటు వేయాలని రఘు రామకృష్ణంరాజు కోరారు. ఉండి నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థులు ఆ పార్టీ ఓట్లను సమానంగా పంచుకుంటారేమో తెలియదు కానీ, తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు, సానుభూతిపరులు, ఏ పార్టీకి సంబంధం లేని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకుల ఓట్లన్నీ టిడిపికే పడుతాయని నా నమ్మకమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. నా నమ్మకం నిజమవుతుందన్న పరిపూర్ణ విశ్వాసం నాకు ఉందని తెలిపారు.

## రామరాజే ముందుండి నన్ను నడిపిస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామరాజే ముందుండి నన్ను నడిపిస్తున్నారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. సొంత అన్నదమ్ముల కంటే ఎక్కువగా మేమిద్దరం కలిసి తిరుగుతున్నామని చెప్పారు. ఎక్కువ వాహనాలలో వెళ్లకుండా కాలినడకనే ఓటర్లను కలుసుకుంటున్నామని, ఎక్కువ వాహనాలను వినియోగిస్తే ఎన్నికల కమిషన్, ఆ ఖర్చును అభ్యర్థి ఖాతాలో రాసే ప్రమాదం ఉందన్నారు. ఈరోజు కూడా మూడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని కలిసి నిర్వహించామని తెలిపారు. మీరు చెబుతున్న రెండవ వ్యక్తి ఫిజికల్ పార్టీ మారకపోయినప్పటికీ, గతంలోని నా సొంత పార్టీతో కెమికల్ బాండింగ్ ఉండి ఉండేమోనన్నారు.

ఇప్పుడు అది ఫెవికాల్ కంటే తీవ్రమైన బంధంగా మారిందన్నారు. ఆయన్ని పార్టీ మారవద్దని నేను కోరాను. నూటికి నూరుపాళ్లు ప్రభుత్వం వస్తుందని, వైకాపా చరిత్రలో కూడా మిగిలినదని నాతోపాటు పార్టీ పెద్దలు కూడా చెప్పి చూశారన్నారు. అయినా ఆయన వినిపించుకోలేదని తెలిపారు. ఇంత భారీ ఎత్తున నామినేషన్ వేసిన తర్వాత ఆయనకు పార్టీకి తెగ తెంపులైనట్టే భావించాలన్నారు. ప్రస్తుతం ఆయన మానసికంగా వైకాపాలో ఉన్నారని, నామినేషన్ వేశారు కాబట్టి తెదేపా క్రమశిక్షణ సంఘం చర్యలు తీసుకుంటుందేమో చూడాలన్నారు. శివరామరాజు రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యారు . 2014లో తిరిగి ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో, టికెట్ దక్కించుకోవడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ఒకరు ఉన్నారని, అది నేనేనని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు.

ఆయనకు గతంలో నా వల్లే సీటు వచ్చిందని... నేను ఆయన్ని పార్టీ వీడకుండా అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేశానని తెలిపారు. శివరామరాజు దృష్టిలో వైకాపా అధికారంలోకి వస్తుందని, ఆ పార్టీ నాయకత్వం పదవి ఇస్తుందని భావిస్తున్నారేమోనని అన్నారు. నరసింహ రాజు, శివరామరాజు మధ్య ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తాయోనని పోటీ నెలకొందన్న రఘురామ కృష్ణంరాజు, ప్రస్తుతం నా వెనుక ఎవరూ లేరని శివరామకృష్ణం రాజు బుకాయించవచ్చు. ఎన్నికల అనంతరం ఆయన, వైకాపాలో చేరవచ్చునన్నారు.

నేను అభ్యర్థి కావడంతో వైకాపా నుంచి కూడా ఆయనకు పోటీ చేయాలని ఒత్తిడి ఉండి ఉండవచ్చునని అన్నారు. శివరామరాజు పోటీ వల్ల నాకు ఓట్లు తగ్గుతాయని అనుకుంటున్నారని, వైకాపా మద్దతుదారులతోనే శివరామరాజు ఎక్కువగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని , శివరామరాజు పోటీ చేయడం వల్ల నాకు మేలే జరుగుతుందని తెలిపారు. వారి వేలితో వారే కన్నెపొడుచుకుంటున్నారని, పాత మిత్రుడిగా ఆయన్ని అభ్యర్థించానని కానీ ఆయన నాకు మేలు చేసేందుకు పోటీ చేస్తున్నారన్నారు.

# ముస్లిం సోదరులకు అండగా ఉంటా..

- **ఆటోనగర్‌లో నీటి సమస్య పరిష్కరిస్తా**
- **గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని**
- **మోటార్ ఫీల్డ్ సోదరులతో సమావేశం**

**గుంటూరు, మహానాడు:**

రాష్ట్ర ప్రయోజనాల కోసం పొత్తు నిర్ణయం జరిగింది. పొత్తు వల్ల ముస్లిం సోదరులకు ఎలాంటి సమస్య ఉండదని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని ఆటోనగర్‌లో గురువారం సాయంత్రం జరిగిన మోటార్ ఫీల్డ్ సోదరుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండగా దొడ్డిచాటున బీజేపీకి సహకారం అందించిందే తప్ప రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కానీ ప్రజా సంక్షేమం దృష్ట్యా, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకలను అరికట్టేందుకు ఎన్డీఏ కూటమి ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పారు. ఆటోనగర్‌లో ఎన్నో ఏళ్లుగా నీటి సౌకర్యం లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే నీటి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నాయకులతోనూ సంప్ర దించి ఇతర సమస్యలపై పరిష్కారానికి



కృషి చేస్తామన్నారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆటోనగర్ అభివృద్ధి చేస్తామంటూ పదేళ్లు వైసీపీ ఎమ్మెల్యే కాలయాపన చేశారని, గెలిచిన తర్వాత ఒకసారి కూడా ఆటోనగర్ వైపు తొంగి చూడలేదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, టీడీపీ నాయకులు భరత్ రెడ్డి, డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైద్యులను వేధించి చంపిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి

- **ఈసారి వస్తే అవయవాలు కూడా అమ్మేస్తాడు**
- **నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు**
- **ఆర్ఎంపీ డాక్టర్లతో ఆత్మీయ సమావేశం**

**నరసరావుపేట, మహానాడు:**

సమాజం కోసం ఎంతగానో తపించే వృత్తుల్లో వైద్య వృత్తి ఒకటి. అలాంటి వృత్తి నుంచి వచ్చిన వాడిగా చెబుతున్నా నియోజకవర్గంలోని వైద్యులకు అండగా నిలిచే బాధ్యత తీసుకుం టానని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణంలోని కపిలవాయి విజయ్‌కుమార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆర్ఎంపీ డాక్టర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా చదలవాడతో పాటు లావు మేఘన, పట్టణంలోని ముఖ్య డాక్టర్లు హాజరయ్యారు. జగన్ రెడ్డి ధన దాహం కారణంగా రాష్ట్రంలో వేలాది మంది పేదలు కల్తీ మద్యంతో ప్రాణాలు కోల్పో తున్నారు. కిడ్నీ వ్యాధులతో మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే ఈ సారి అవయవాలు కూడా అమ్ముకుంటాడేమోనని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి లాంటి దోపిడీదారుడిని రాష్ట్రం నుంచి తరిమేందుకు వైద్యులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఎంతో మంది



నాయకులను చూశాం కానీ, ప్రజల ప్రాణాలను తీస్తూ అందులో కూడా కాసులు వెతుక్కునే వారిని ఎప్పుడూ చూడలేదన్నారు. వైద్యులు అంటేనే సమాజంపై ఎంతో సేవాభావం కలిగిన వారని, అలాంటి వైద్యులను కూడా వేధించి చంపిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు. నర్సీపట్నంలో డాక్టర్ సుధాకర్, చిత్తూరులో డాక్టర్ అనితారాణి లాంటి వారిని వేధించిన విధానం అత్యంత బాధాకరమన్నారు. ప్రజలంతా కూటమిని గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. సేవా భావం కలిగిన వ్యక్తులుగా మనం కూడా వారి సంకల్పానికి తోడుగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 26, ఏప్రిల్ 2024





# నేరాలు, ఘోరాలు చేసే
# ఘరానా ముఠా నాయకుడు జగన్ రెడ్డి

- అన్నమయ్య గేటును కొట్టుకుపోయేలా చేసి అమాయకుల్ని చంపాడు
- ధరల బాదుడు, ఛార్జీల వాతలు, పన్నుల భారాలు తప్ప జగన్ సాధించిందేంటి?లి
- హంద్రీనీవా, గాలేరు-నగరి గాలికొదిలేసిన సీమ ద్రోహి జగన్ రెడ్డి
- జగన్ రెడ్డి అనే సైకో ప్రతి ఎన్నికకూ.. ఒక సింపతీ డ్రామాతో వస్తున్నాడు
- వివేకా హత్యపై చెల్లి అడుగుతున్న ప్రశ్నకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి
- హంతకున్ని వెనకేసుకొస్తూ.. ఇంటి సమస్యను రాష్ట్ర సమస్యగా మార్చే ప్రయత్నం
- అడ్డగోలుగా జరిగిన జిల్లాల విభజనను పున:సమీక్షించి ప్రజల ఆకాంక్షలు గౌరవిస్తాలి
- రైల్వే కోడూరు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**రైల్వే కోడూరు:**

కోడూరు జనసంద్రం సముద్రాన్ని మరపిస్తోంది. ఈ జన సమూహాన్ని చూశాక జగన్ రెడ్డికి ఓటు పడుతుందని నమ్ముతున్నారా? ఒక అహంకారి, ఒక విధ్వంసకారి, రాష్ట్రాన్ని దోచేసిన వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా



ఉంది. ఐదేళ్లు పరదాలు కట్టుకుని తిరిగాడు. నేను, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేశాం. ఏ రోజైనా పరదాలు కట్టుకున్నామా? సిద్ధం అని జగన్ రెడ్డి అంటున్నాడు. మేము చెబుతున్నాం. ప్రజలూ చెబుతున్నారు. మేమంతా నిన్ను గద్దె దించడానికి సిద్ధమని చెబుతున్నాం.

రైల్వే కోడూరుకు ఈ జగన్ రెడ్డి ఏమైనా చేశాడా? చిన్న పని అయినా చేశాడా? ఎలాంటి మేలైనా చేశాడా? సొంత జిల్లాకు కూడా మేలు చేయని వ్యక్తి రాష్ట్రానికి అవసరమా? అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి కారణం ఈ జగన్ రెడ్డి. ఇలాంటి వ్యక్తి మూడు రాజధానులు కాపాడుతాడంట. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పూయలేదు.

ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కూడా కట్టించని దుర్మార్గుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడు. ఇలాంటి సైకో పోవాలి కూటమి గెలవాలి. పేదల జీవితాల్లో మార్పు రావాలన్నా, వెలుగు రావాలన్నా.. సైకోని తరిమికొట్టాలి. జీవన ప్రమాణాలు పెరగలేదు గానీ ఖర్చులు పెరిగాయి. ఆదాయం పెరగలేదు కానీ అవస్థలు పెరిగాయి. ఇలాంటి చెత్త ముఖ్యమంత్రిని ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. రూ.200 ఉన్న కరెంటు బిల్లు రూ.1000 చేశాడు. ఆర్టీసీ ఛార్జీలు పెంచాడు. పెట్రోల్ డీజిల్ ధరలు, నిత్యావసరాల ధరలు చూస్తే పేదలు బెంబేలెత్తిపోతున్నారు. మద్యంలో చేస్తున్న దోపిడీ అయితే ఎంత చెప్పినా తక్కువే. గతంలో క్వార్టర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 అయింది. రూ.140 ఎటు పోతోంది. పేదలకు నాసిరకమైన మద్యం పోసి, మహిళల మాంగళ్యాలు తెంచేసి, ఆ సొమ్మును తాడేపల్లి ఖజానా నింపుకుంటున్నాడు.

ఇక్కడే ఒక పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడు. ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ ఒకే కుటుంబం నుండి ఉన్నా.. నియోజకవర్గానికి పైసా ప్రయోజనం లేదు. కానీ, ఇక్కడ బైరైటీస్ మాత్రం దిగమింగేశాడు. ఇక్కడి బైరైటీస్ గనుల్ని తవ్వి వేల కోట్లు వెనకేసుకున్నాడు. ఎర్రచందనం మొత్తాన్ని మూకుమ్మడిగా అమ్ముకున్నాడు.

గతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ అనే ప్రస్తావన లేకుండా నియంత్రించాం. కానీ, నేడు అధికార పార్టీ నాయకులే స్మగ్లర్లను వెనకేసుకొచ్చారు. వేల కోట్లు వెనకేసుకున్నారు. చివరికి చిత్తూరు సీటు కూడా ఒక స్మగ్లర్‌కి ఇచ్చారు.

మద్యం, ఇసుక, గనుల్లో దోచుకున్న సొమ్ముతో మిమ్మల్ని కొనేందుకు ప్రయత్నిస్తున్నాడు. నేను అధికారంలో ఉన్నపుడు కన్నెర్రజేస్తే పెద్దిరెడ్డి బయటకొచ్చేవాడా? ఆవులాపల్లి రిజర్వాయర్ పనులు చేయకుండానే రూ.600 కోట్లు దోచేశాడు. ఎన్జీటీ రూ.100 కోట్ల ఫైన్ వేస్తే ప్రజల సొమ్ము జరిమానాగా చెల్లించారు. హంద్రీనీవా పనులు పూర్తి చేయలేదు.

గాలేరు నగరికి నీరివ్వలేని సిగ్గులేని ప్రభుత్వం ఇది. హంద్రీనీవాపై గండికోట నుండి మరో ప్రాజెక్టు మంజూరు చేసి పనులు చేయలేదు. కానీ రూ.1500 కోట్ల బిల్లులు చెల్లించుకున్నారు. ఈ అంశాలన్నీ బయటకు తీసుకొచ్చినందుకు అంగల్లులో నాతో సహా 600 మంది నా కార్యకర్తలపై కేసులు పెట్టారు. మిస్టర్ పాపాల పెద్దిరెడ్డీ.. నీ పనైపోయింది. నీ కుటుంబ పాలన అంతమైపోయింది. నీ దోపిడీని అంతం పలికేందుకు కోడూరు ప్రజలు నినదిస్తున్నారు.

నీ దగ్గర దోచుకున్న డబ్బులుండొచ్చు.. కానీ మా దగ్గర ప్రజాబలం ఉంది. ప్రజా బలం ముందు నీ డబ్బు మదం పనికిరాదు. ఇక్కడి ఎంపీ మిథున్ రెడ్డి పిఠాపురం వెళ్లి అక్కడ పవన్ కల్యాణ్ ని ఓడిస్తానంటున్నాడు. ఈ బచ్చా ఓడిస్తానంటే నవ్వాలా వద్దా? ఈ పుడింగి పెద్దిరెడ్డి కుప్పంలో నన్ను ఓడిస్తానంటున్నాడు. నడమంత్రపు సిరి వస్తే.. కొవ్వెక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తామంటే తెలుగు దేశం కార్యకర్తలు, జనసైనికులు, బీజేపీ నేతలు చూస్తూ ఊరుకోరని గుర్తుంచుకో. పెద్దిరెడ్డి అరాచకాన్ని రాజకీయంగా భూ స్థాపితం చేయడం తథ్యం.

జగన్ రెడ్డి అనే సైకో ప్రతి ఎన్నికకూ.. ఒక సింపతీ డ్రామాతో వస్తున్నాడు. 2009లో తండ్ర చనిపోతే కనీసం బాధపడకపోగా.. ముఖ్యమంత్రి చేయమంటూ సంతకాలు సేకరించాడు. 2014లో తండ్రి లేని బిడ్డ అని ప్రజల్ని ఓట్లు అడిగాడు. 2019లో బాబాయి బాత్రూం మర్డర్‌ని అడ్డం పెట్టుకుని సింపథీ కోసం ప్రయత్నించాడు. హంతకుడెవరో తెలిసి



కూడా అంతా దేవుడికే తెలియాలి అంటున్నాడు.

గుండెపోటు అన్నాడు. తర్వాత నారా సుర రక్త చరిత్ర అన్నాడు. చివరికి వివేకా కుమార్తె పోస్టు మార్టం కోసం పట్టుబడితే అప్పుడు హత్య విషయం బయటికొచ్చింది. జగన్ రెడ్డి వైఖరి నచ్చక వారింట్లో వారు విభేదిస్తే దాన్ని మాకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సమైక్య రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి పదవికి కిరణ్ కుమార్ రాజీనామా చేశాడు.

కానీ, జగన్ రెడ్డి సోనియా వెంట చేరి డ్రామాలాడాడు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు జగన్ రెడ్డిని ఇక్కడ ఉండొద్దని తరిమేశాడు. ఇలాంటి అరాచక శక్తి వెంట ఉండొద్దని ముందే భయపడి బెంగళూరుకు తరిమేశాడు.

ప్రజలు గెలవాలని మేమంతా కలిశాం. రైల్వే కోడూరులో తెలుగుదేశం పార్టీ గుర్తు లేకుండా ఎప్పుడూ ఎన్నికలకు వెళ్లలేదు. కానీ, ఈ రోజు కూటమి ధర్మానికి కట్టుబడి జనసేన, బీజేపీ పోటీలో ఉన్నారు. ఈ కూటమిలోని ప్రతి పార్టీ కూడా త్యాగాలు చేసింది. అది రాష్ట్రం కోసం. కానీ, ఈ జగన్ రెడ్డి చెల్లిని, తల్లిని గత ఎన్నికల్లో వాడుకుని గెంటేసి దాన్ని మాపైకి నెట్టాలని చూస్తున్నాడు.

మీ ఇంట్లో జరిగే గొడవల్ని మాపైకి నెట్టి సానుభూతి పొందాలని ప్రయత్నిస్తున్నాడు. వివేకాను ఎమ్మెల్సీగా ఓడించింది జగన్ రెడ్డి, అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి కాదా? అవినాశ్ రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వొద్దని, అవసరమైతే షర్మిలకు ఇవ్వమంటే వివేకాపై దాడి చేసి చంపేశారు. సమాధానం చెప్పాలని సునీత రెడ్డి ప్రశ్నిస్తుంటే మాపైకి నింద నెట్టేస్తారా?

అక్క చెల్లి అవ్వ తాత అంటూ దగా చేస్తున్నాడు. భార్య మాట విని తల్లిని గెంటేసినోడు ప్రజలకు ఏం చేస్తాడు? మీ కుటుంబంలోని గొడవని రాష్ట్ర గొడవగా చిత్రీకరించాలనుకుంటే ప్రజలు సహించరు. అమాయకుడిగా మొహం పెట్టి, నేరాలు చేసే ఘరానా ముఠా నాయకుడు ఈ జగన్ రెడ్డి.

కూటమి అధికారంలోకి రాగానే ఎర్ర స్మగ్లర్లకు బేడీలేస్తాను. చిత్తూరులో ఎర్రచందనం స్మగ్లర్‌కి సీటిచ్చారంటే వీరి నిబద్ధత ఏంటో అర్థం చేసుకోవాలి. బెస్తపల్లి, చెయ్యేరులో ఇసుక దోపిడీని అరికడతాం.కోడూరు వెంకటపల్లి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తాం. మామిడి, అరటి, బొప్పాయి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్ని ప్రోత్స హిస్తాను.

గతంలో డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్, స్ప్రింక్లింగ్ అమలు చేస్తే జగన్ రెడ్డి రద్దు చేశాడు. వాటిని పునరుద్ధరిస్తాను. చిట్వేలి ప్రభుత్వ జూనియర్ కాలేజీ పనుల్ని పూర్తి చేస్తాను. సోమశిల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతంలోని చెరువులన్నీ నింపే బాధ్యత నేను తీసుకుంటాను. చెంగల్రాయుడు లాంటి సీనియర్ నాయకుడు తన సీటును త్యాగం చేశాడు. పని చేసిన ప్రతి కార్యకర్తను గౌరవించే బాధ్యత నేను తీసుకుంటాను.

నియోజకవర్గ ఇంఛార్జి రూపానందరెడ్డి చేసిన త్యాగాన్ని కూడా గుర్తించి అండగా ఉంటాను. ప్రతి ఒక్క పార్టీ ఓటు ట్రాన్స్ ఫర్ కావాలి. రాజంపేట పార్లమెంటును గెలిపించుకుందాం. జిల్లాల విభజన కూడా అడ్డగోలుగా జరిగింది. రాజంపేటకు దగా చేసిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రామచంద్రారెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నాయి.

రెండు జిల్లాల్లో పెత్తనం చెలాయించేందుకు వీలుగా జిల్లాల విభజనను గందరగోలం చేశాడు. అధికారంలోకి రాగానే అన్ని వర్గాలు, ప్రాంతాల వారి అభిప్రాయాలను గౌరవిస్తూ జిల్లా సరిహద్దుల్ని మార్చేందుకు చర్యలు తీసుకుంటాను.

## మోసగించినందుకు కాంగ్రెస్‌కు ఓటేయాలా?

**మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటే**

**17 ఎంపీ స్థానాలను గెలుస్తాం**

**బండి సంజయ్ నామినేషన్‌లో కిషన్‌రెడ్డి**

**గడీల వారసులు కావాలా? గరీబోళ్ల బిడ్డ కావాలా?: బండి**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్**

**కరీంనగర్, మహానాడు:**

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత సీఎం భూపేంద్ర, కిషన్ రెడ్డి కరీంనగర్ హెలిప్యాడ్ వద్దకు రాగానే బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాపరామకృష్ణలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నేరుగా జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చిన గుజరాత్ సీఎం, కిషన్‌రెడ్డిలతో కలిసి బండి సంజయ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముగ్గురూ ఒకే కాన్వాయ్‌లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ఓపెన్ టాప్ వాహనం ఎక్కి మాట్లాడారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలో రేవంత్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీల పేరుతో 100 రోజుల్లో




అమలు చేస్తామని చేయలేదు. రైతులను మోసగించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కేసీఆర్‌కు ప్రజలను ఓట్లు అడిగే హక్కులేదన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకే తానుముక్కలేనని విమర్శించారు. మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటే అని విమర్శించారు. రాష్ట్రంలో 17కు 17 ఎంపీ సీట్లలో భారతీయ జనతా పార్టీ గెలవబో తోందని తెలిపారు. కరీంనగర్‌లో ప్రజల కోసం పోరాటం చేసిన అభ్యర్థి ఎవరో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు.

**గడీల వారసులు కావాలా? గరీబోళ్ల బిడ్డ కావాలా?**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు.. నాకు వారిలా కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. గడీల వారసులు కావాల్నా? గరీబోళ్ల బిడ్డ బండి సంజయ్ కావాల్నా గుండెమీద చేయి వేసుకుని ఓటేయండి అంటూ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కేసీఆర్ అనే నాణేనికి బొమ్మాబొరుసు లాంటి వారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడ్కెనా రైతులను ఆదుకున్నాడా? పంట నష్టపోతే సాయం చేయించారా? అని ప్రశ్నించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ నిధులు దారి మళ్లిస్తే, ఆర్వోబీ నిధులు ఇవ్వకపోతే ఏనాడ్కెనా లేఖ రాశారా? అని అడిగారు. వినోద్ కుమార్ నాన్ లోకల్... మరి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు? లోకలా? నాన్ లోకలా? చివరకు కాంగ్రెస్ క్యాడరే ఏం చెప్పాలో అర్థం కాక అయోమయంలో ఉన్నారన్నారు. బీజేపీని గెలిపించాలని అభ్యర్థించారు.

## సూరత్ లోక్‌సభ ఏకగ్రీవమైంది...

**ఇక మన లక్ష్యం 399 సీట్లు**

**గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్ వ్యాఖ్యలు**

**గుజరాత్, మహానాడు:**

కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్‌కు ముఖ్య అతిథిగా హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందని, ఇంకా 399 సీట్లు మన లక్ష్యమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారని, 400 సీట్లతో మూడోసారి మోదీ ప్రధానమంత్రి కానున్నారని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచంలో భారతదేశం గౌరవాన్ని పెంచారు. భారత విద్యార్థులను తిరిగి సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపిన ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుందని తెలిపారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144